జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 128 | బుధవారం 1 అక్టోబరు- 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




## పోయిరావమ్మా.. గౌరమ్మా..

(సందేశం టైమ్స్): తీరొక్కపూలతో రాజన్న సిరిసిల్ల జిల్లా మురిసి పోయింది.. పోయిరావమ్మా... గౌరమ్మా... మళ్లీ రావమ్మా.. బతుకమ్మా.. అంటూ మహిళలు బతుకమ్మలను సాగనంపారు. మంగళవారం సద్దుల సంబురంతో తొమ్మిదిరోజుల పాటు వైభవంగా జరిగిన పూల పండుగ మురిసిపోయింది. అందాల బతు కమ్మ సొగసు చూసి ఆడపడు చులు పులకరించి పోయా రు. గునుగు, తంగేడు, పట్టుకుచ్చులు, గడ్డిపూల తో పాటు తీరొక్క పూల తో తెలంగాణ సంస్కృతి, వైభవానికి నిలువెత్తు నిదర్శనం గా బతుకమ్మ పూలతో పుడమి తల్లికి పుష్పార్చన చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ చుట్టూ భక్తి, ఆనందోత్సాహాలతో పల్లె, పట్టణ కూడళ్లలో మధురంగా వినిపించిన పాటలు ఆటకు మహి ళలు, యువతులు, చిన్నారులు, చప్ప ట్లతో జతకలిసి అడుగులు వేశారు. కులాలకతీతంగా ఇచ్చి పుచ్చుకున్న వాయినాలు ఆత్మీయతకు దర్పణం పట్టాయి. ఎంగిలి పూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలను తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన సద్దుల బతు కమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో పసుపు పారబోసినట్లు తంగేడు, బంతి పూలు, ఏ దిక్కున చూసినా పలకరింపులుగా కట్ల పూలు, గుమ్మంలోంచి తొంగి చూసిన గునుగులు, మందారాలు పరిమళించాయి. బతుకమ్మ ఘాట్ వద్ద మానేరు వాగు నీటిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

### ముఖ్యమంత్రిని కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ..

## రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్ బహూకరణ

**జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన క్రికెటర్ తిలక్ వర్మను అభినందించి, సన్మానించిన ముఖ్యమంత్రి**

**క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎంను కలిసిన తిలక్ వర్మ**



(సందేశం టైమ్స్): ఆసియా కప్ ఫైనల్‌లో రాణించిన తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మ... సీఎం రేవంత్ రెడ్డికి క్రికెట్ బ్యాట్‌ను బహుమతిగా అందజేశారు. క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి తిలక్ వర్మ ముఖ్యమంత్రిని కలిశారు. ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, టూరిజం డిపార్టుమెంట్ ఎండీ క్రాంతి ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సరూర్ నగర్ మైదానంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన నేపథ్యంలో వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ వేడుకలో అతిపెద్ద బతుకమ్మ, అతిపెద్ద జానపద నృత్యంగా సరూర్ నగర్ బతుకమ్మ వేడుక రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

### రాష్ట్రంలో అమలులోకి

## ఎన్నికల కోడ్




హైదరాబాద్, సెప్టెంబరు 30(సందేశం టైమ్స్) : రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల నియమావళి సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆ నియమావళిని కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచిస్తూ మంగళవారం సంబంధిత విభాగం మార్గదర్శకాలు జారీచేసింది. దీని ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో, బయట గోడలపై రాజకీయ నాయకుల ఫొటోలు, పేర్లుగాని వారికి సంబంధించిన గుర్తులు, జెండాలుగాని ఉ ండకూడదని పేర్కొన్నారు. ఒకవేళ ఉంటే వాటిని తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక మాధ్యమాల్లో రాజకీయ వ్యాఖ్యలు, చర్చలు, పోస్ట్‌లు చేయకూడదని, ప్రత్యక్షంగా గానీ.. పరోక్షంగా గానీ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని పేర్కొన్నారు.

## సీటుకు ముగ్గురు



హైదరాబాద్, సెప్టెంబరు 30 (సందేశం టైమ్స్) : రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించింది. జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉన్న నేపథ్యంలో... ఒక్కో స్థానానికి ముగ్గురితో ప్రాథమికంగా ఓ జాబితాను సిద్ధం చేయాలని నిర్ణయించింది. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల నుంచి వచ్చిన ఆ జాబితాలను పరిశీలించి జడ్పీటీసీ అభ్యర్థిని టీపీసీసీ ఖరారు చేయనుంది. స్థానిక ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఇన్‌చార్జి మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జడ్పీటీసీ స్థానాలకు పార్టీ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లా మంత్రులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ముఖ్య నాయకుల అభిప్రాయాలు తీసుకుని ఈ నెల ఐదో తేదీ కల్లా ఆశావహుల జాబితాను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఒక్కో స్థానానికి ముగ్గురు ఆశావహులతో జాబితాను రూపొందించి టీపీసీసీ అధ్యక్షునికి పంపాలని తెలిపారు. ఆ జాబితాలపై చర్చించిన తర్వాత టీపీసీసీనే అభ్యర్థిని నిర్ణయిస్తుందని వివరించారు. జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికలో వారి గుణగణాలు, అభ్యర్థులకు ప్రజల్లో ఉన్న పరపతి, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. మంచి అభ్యర్థిని ఎంపిక చేస్తే ఎన్నిక సాఫీగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని రకాలుగా అర్హులైన అభ్యర్థులనే పీసీసీ ఎంపిక చేస్తుందని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. కాగా, ఎంపీటీసీ అభ్యర్థులను స్థానికంగా డీసీసీ స్థాయిలోనే ఎంపిక చేయాల్సి ఉంటుందని కాంగ్రెస్ నిర్ణయించినట్టు తెలిసింది. ఒకవేళ ఏకగ్రీవం కాకపోతే అభ్యర్థుల జాబితాను పీసీసీకి పంపించాలని సూచించినట్టు సమాచారం

## ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతా: కవిత



(సందేశం టైమ్స్): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవల కొత్త పార్టీ ఏర్పాటు ఆసక్తి వ్యాఖ్యలు చేసారు. ఈ విషయంపై మీడియా వర్గాల నుంచి వచ్చిన ప్రశ్నలకు ఆమె స్పష్టమైన సమాధానం ఇచ్చారు. ప్రస్తుతానికి కొత్త పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోలేదని, అవసరం, సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతానని వ్యాఖ్యానించారు.

## ఫ్యూచర్‌సిటీ టు అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం డీపీఆర్ కన్సల్టెన్సీ!

హైదరాబాద్, సెప్టెంబరు 30(సందేశం టైమ్స్) : హైదరాబాద్‌లోని ఫ్యూచర్‌సిటీ నుంచి అమరావతి మీదుగా మచిలీపట్నం (బందరు) వరకు ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ మార్గంలో కీలక ముందడుగు పడింది. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అలైన్‌మెంట్‌ను సిద్ధం చేయగా దీనిపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించేందుకు కన్సల్టెన్సీ నియామకం దిశగా అడుగులు పడ్డాయి. అక్టోబరు మూడో వారంలోగా డీపీఆర్ రూపకల్పన కోసం ఒక కంపెనీకి బాధ్యతలు అప్పగించేందుకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) చర్యలు ప్రారంభించింది. ఇందుకోసం టెండర్లకు వెళ్లకుండా.. ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐ పరిధిలో పలు రోడ్ల కోసం డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్న కొన్ని కంపెనీల్లో ఒకదానికి ఈ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఫ్యూచర్‌సిటీ నుంచి మచిలీపట్నం వరకు 12 వరుసలతో రహదారిని మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. ఈ నేపథ్యంలో 4/6 వరుసల రహదారి నిర్మాణానికి వీలుగా అలైన్‌మెంట్‌ను రూపొందించేలా కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణకు డిజైన్లివ్వండి

(సందేశం టైమ్స్): కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు అవసరమైన డిజైన్లు తయారు చేయడానికి వీలుగా అంతర్జాతీయ స్థాయి సంస్థల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ(ఈవోఐ) కోరుతూ ప్రభుత్వం మంగళవారం జాతీయస్థాయిలో నోటిఫికేషన్ జారీ చేసింది. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కోసం ఈవోఐ పిలవడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ఈనెల 19న నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు ఇచ్చిన విషయం విదితమే. ఆ తర్వాత రెండువారాల్లోగా డిజైన్ కన్సల్టెంట్‌ను ఎంపిక చేయాలని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కూడా ఆదేశాలు ఇచ్చారు. డిజైన్లు సిద్ధం చేయాలంటే విధిగా జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) నివేదిక ప్రకారం బ్యారేజీల్లో వానాకాలానికి ముందు తర్వాత భూభౌతిక/భూసాంకేతిక పరీక్షలు చేయాల్సి ఉ ంటుంది. వానాకాలానికి ముందు అవసరమైన పరీక్షలన్నీ చేశారు.

# ఘనంగా బతుకమ్మ సంబరం



సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 30 సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం సాయిపేట గ్రామంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో శ్రద్ధగా మోసుకొని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పూలతో నిండిన బతుకమ్మల చుట్టూ మహిళలు సాగే పాటలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది.సాయిపేట గ్రామంలో చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు మహిళా శక్తి ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.సాంప్రదాయ ఆటలు, పాటలతో పండుగ వైభవం మరింత ఆకర్షణీయంగా మారింది.ఊరికి పూల వాసన పరిమళించి,



సంస్కృతీ సౌరభం వెదజల్లిన బతుకమ్మ వేడుకలు తెలుగు తల్లి తలపెట్టిన ఆభరణంలా మెరిసాయి. ఈ కార్యక్రమంలో ఆడపడుచులు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 30సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం గౌర్రెకల్ గ్రామంలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో శ్రద్ధగా మోసుకొని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పూలతో నిండిన బతుకమ్మల చుట్టూ మహిళలు సాగే పాటలతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారింది.సాయిపేట గ్రామంలో చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు మహిళా శక్తి ప్రతీకగా, తెలంగాణ సాంస్కృతిక ఐక్యతకు నిదర్శనంగా




నిలిచాయి.సాంప్రదాయ ఆటలు, పాటలతో పండుగ వైభవం మరింత ఆకర్షణీయంగా మారింది.ఊరికి పూల వాసన పరిమళించి, సంస్కృతీ సౌరభం వెదజల్లిన బతుకమ్మ వేడుకలు తెలుగు తల్లి తలపెట్టిన ఆభరణంలా మెరిసాయి. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్, చాకలి యాదగిరి, ఆడపడుచులు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా రామానంద చటర్జీ 82, వ వర్ధంతి

## రామానంద చటర్జీ వర్ధంది సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు,అధికారులు, ప్రజా ప్రతినిధులు.

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30సెప్టెంబర్ మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో భారతదేశ మొట్టమొదటి పాత్రికేయ పితామహుని వర్ధంతి వేడుక సందర్భంగా గత రెండు సంవత్సరాల క్రితం ఆయన పేరుతో ఏర్పాటు చేసిన రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ అధ్యకుడు నాగరాజు చారీ,తో పాటు జర్నలిస్ట్ లు చటర్జీ 82,వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపీవో పుణ్యదాస్, ప్రజా ప్రతినిధులు రాజీవ్ రెడ్డి, పోల నవీన్, హాజరయ్యారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలాంటి మహానుబావున్ని మనము చూడని ఆచారణలో ఎందరో స్వాతంత్ర సమరయోధుల మధ్య తొలి పాత్రికేయునిగా సేవలందించిన గొప్ప వ్యక్తి రామానంద చటర్జీ, కావడం గొప్ప విషయమని వారు కొనియాడారు. చటర్జీ జ్ఞాపకాలను మన ముందుకు తెచ్చి ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను జరుపుకోవడం






చాలా మంచి విషయం అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు చారి,ని తోటి జర్నలిస్టలను అభినదించారు..ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు రవికుమార్ గౌడ్, సత్యనారాయణ, మధు, శ్రీశైలం, కృష్ణ, జామిరోద్దీన్, రమేష్, ప్రవీణ, శ్రీ శైలం, ఆకుల యాదగిరి, ప్రజా ప్రతినిధులు సందీప్ కుమార్, పురుషోత్తం, తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# బస్వపూర్ గ్రామంలో అంగరంగ వైభో వంగా బతుకమ్మ సంబరాలు



సందేశం టైమ్స్ :అందోల్ నియోజకవర్గ ప్రతినిధి 30సెప్టెంబర్ పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆదరించే పెద్ద పండుగ పూలు బాగా వికసించే కాలంలో జల వనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి భూమితో జలంతో మానవ సంబరంగా జరుపుకోబడుతుంద. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా శ్రీలు బొడ్డెమ్మ ను బతుకమ్మతో పాటు చేసే నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులపాటు జరుపుకుంటారని అందరికీ తెలిసిన విషయమే కానీ ఆ తొమ్మిది రోజులు విశిష్టత గురించి. గౌరీ అమ్మవారికి తొమ్మిది రకాల పూలను సమర్పిస్తారు. బంతి, చామంతి, తంగేడి, రుద్రాక్ష, కుంబాడి, వీర, మందారం, గడ్డిపూలు మొదలగు వాటిని బొమ్మరించి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి దానిపై పసుపు ముద్దను ఉంచుతారు. దీనినే బతుకమ్మ దేవత గౌరమ్మగా ఎంతో భక్తితో కొలుస్తారు. బతుకమ్మ పండుగను మానవాళికి ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాలనుతెలిపే పండుగ బతుకమ్మ పండుగను చెప్పుకుంటారు. మనుషులందరికీ ప్రకృతితో విడదీయరాని బంధం ఉందని ప్రతి ఒక్కరూ ఎంతో ప్రకృతికి దగ్గరగా ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబాన్ని పాడిపంటలను చల్లగా చూడాలంటూ ఆ తల్లిని వేడుకుంటారు. బస్వపూర్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ విష్ణయ్య, అంజిరెడ్డి, మాణిక్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దుర్గారెడ్డి, బర్మల రాజు,స్వామి, మాజీ సర్పంచ్ సుభాష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, ఎర్రగుళ్ల రాములు,మహేందర్ రెడ్డి,బస్వాపూర్ గ్రామ పెద్దలు సంబంధించిన ఆడపడుచులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఉద్యోగులు , రాజకీయ పార్టీ ప్రతినిధులు MCC (Model Code of Conduct) కచ్చితంగా పాటించాలి- కలెక్టర్

సంగారెడ్డి జిల్లా సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30సెప్టెంబర్ రెండవ స్థానిక సంస్థల ఎన్నికల 2025, %వీూజ,,ూజ%, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు %వీ జ జ% నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు . రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా ఆర్డర్ నిబంధనలు 100% పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని , అన్నారు. జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు



, రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా, జిల్లా వెనుకబడినతరగతులసంక్షేమశాఖ అది అధికారి జగదీష్ , కాంగ్రెస్ పార్టీ. పాషా. బి ఆర్ ఎస్. తారా సింగ్ . బిజెపి. తులసి రెడ్డి . సిపిఎం. అడివయ్యా . సిపిఐ. కృష్ణ. ఎంఐఎం. యాకూబ్ అలీ . టిడిపి. బదయ్య. బీఎస్పీ. దేవిడ్ ,సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లోకి కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్



సూర్యాపేట, సెప్టెంబర్ 30:రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో సోమవారం నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, జిల్లాలోని 23 మండలాల్లో జడ్పీటీసీ, 235 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు చెప్పారు. అలాగే 486 గ్రామపంచాయతీలకు, 4,388 వార్డ్ల సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయని వెల్లడించారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి విడత సూర్యాపేట డివిజన్కి సంబంధించినవి అక్టోబర్ 9న, రెండో విడత కోదాడ, హుజూర్నగర్ డివిజన్లకు సంబంధించినవి జరగనున్నట్లు వివరించారు.జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు 4,403 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 1,272 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 6,94,815 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 3,40,743 మంది పురుషులు, 3,54,050 మంది మహిళలు ఉన్నారని కలెక్టర్ వివరించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, శిక్షణ కార్యక్రమాలు అన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ లను పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. అలాగే మీడియా ద్వారా వచ్చే చెల్లింపు వార్తలను కఠినంగా పర్యవేక్షిస్తామని, అలాంటి ఖర్చులను అభ్యర్థుల ఖాతాల్లో చూపించనున్నట్లు వివరించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఎటువంటి ప్రభుత్వ పథకాల మంజూరు, గ్రౌండింగ్, ప్రారంభోత్సవాలు జరగవని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, జడ్పీ సీఈఓ అప్పారావు, డిపిఓ యాదగిరి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార ఇంజనీర్ మల్లేశం, డిప్యూటీ సీఈఓ శిరీష, డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# "గంగమ్మ ఒడిలో చేరిన బతుకమ్మ"

## మర్వెల్లిలో శోభాయమానంగా సద్దుల బతుకమ్మ పెద్దపట్ల రాజు పటేల్ అధ్వర్యంలో ఉత్సవాలు



సందేశం టైమ్స్: సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30 సెప్టెంబర్, వట్పల్లి మండలం, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి "పువ్వుల చక్రం... పాటల హర్షం... కోలాటాల కదలిక"సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని మర్వెల్లి గ్రామం లో సద్దుల బతుకమ్మ పండుగను పెద్దపట్ల రాజు పటేల్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా జరిపారు. తామర, గునుక, తాంగేడి, బంతి వంటి రంగురంగుల పువ్వులతో తయారైన బతుకమ్మను, గ్రామ యువతీ యువకులు, పెద్దలు కలిసి సంతోషంగా ఎత్తిపట్టారు.గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో, పాటలతో, కోలాటాలతో మల్లెతీగల్లా ఊరంతా నడిపారు. చివరగా గ్రామ శివారులోని గంగమ్మవాగులో బతుకమ్మ ను ఇడిచారు ఈ







సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు అంతా సకుటుంబంగా పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

# సంపాదకీయం

## సమ్మిళిత సమతా సమాజ స్వాప్నికులు

'ఈ సమావేశానికి ఒక యువకుడు అధ్యక్షత వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అని సునీతాతాయి అన్నారు. పూణేలో సమాజ్‌వాది ఏక్‌జుతాత సమ్మేళన్‌లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించేందుకు అవినాష్ పాటిల్‌ను ఆహ్వానిస్తూ ఆమె అన్న మాటలవి. 'నాకు ఇప్పుడు 55 సంవత్సరాలు. నేను ఎలా యువకుడిని అవుతాను?' అంటూ అవినాష్ విస్మయ పడ్డారు. 'సోషలిస్టులు ఎవరైనాసరే అరవై సంవత్సరాల వయసు లోపు వారు యువకులే, అదే గాంధేయవాదులు అయితే 75 ఏళ్ల వరకు వారు యువకులే సుమా' అని నేను చమత్కరించాను. ఇదలా ఉంచితే భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూణేలో జరిగిన సమ్మేళన్‌లో దేశం నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. %నా చమత్కారపూరిత వ్యాఖ్య ఒక బాధాకరమైన సత్యాన్ని కప్పిపుచ్చింది. భారతీయ సోషలిస్టు ఉద్యమ వారసత్వం క్షీణించి పోతోంది. వర్తమాన భారతదేశంలో మనకు ఆ స్ఫూర్తిదాయక భావజాలం అవసరం అమితంగా ఉన్నది. హిందీ భాషా రాష్ట్రాలలో విద్వేష రాజకీయాలను సమర్థంగా సవాల్ చేసిన ఆ రాజకీయ భావజాల చైతన్యం తగ్గిపోయింది. నకిలీ జాతీయవాదాన్ని చీల్చి చెండాడేందుకు అవసరమైన మేధా అస్త్రాలు నేటి యువ ప్రతిఘటనకారులకు అందుబాటులో లేకుండా పోయాయి. పాతకాలంలో తమ స్ఫూర్తిదాయక పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ కాలం అంచున ఉన్న సోషలిస్టులకే కాదు, జాతికే ఇదొక పెద్ద విషాదం. పూరించుకోలేని మహానష్టమది.మన జాతీయ జీవితంలో సోషలిస్టు ఉద్యమ చరిత్ర విస్మృతి అగాథాల్లోకి జారిపోయింది. భారతీయ సోషలిస్టుల గురించి ఎవరైనా ఒక యువకుడిని అడగండి. సమాధానం ఇవ్వలేక తెల్లమొహం వేస్తాడు. ఒక సోషలిస్టు, ఒక కమ్యూనిస్టు, అజ్ఞాత జీవితంలో ఉన్న ఒక మావోయిస్టు మధ్య ఉన్న తేడాలు ఏమిటో నేటి యువతలో ఎంత మందికి తెలుసు? నవయువ భారతీయుల దృష్టిలో వారందరూ 'వామపక్షీయులే'. గడిచిన కాలం, సాగిపోయిన చరిత్ర అవశేషాలు మాత్రమే సుమా! మీరు ములాయం సింగ్ యాదవ్ గురించి వినే ఉంటారు. ఆయనేమీ ఆదర్శ సోషలిస్టు రాజకీయవేత్త కాకపోయినా జనప్రియ సోషలిస్టు నేతలలో ఒకరు. పాతకాలం పాత్రికేయులు కాంగ్రెస్ పాలకులపై నిత్యం నిప్పులు చెరిగే జార్జి ఫెర్నాండెజ్, విద్దూరంగా ప్రవర్తించే రాజ్ నారాయణ్‌ను గుర్తు చేసుకుంటారుగానీ కర్పూరీ ఠాకూర్, మధు లిమాయే, ఎస్‌ఎమ్ జోషీ, రబీ రే, మృణాల్ గోరే, కిషన్ పట్నాయక్‌ల గురించిన జ్ఞాపకాల ముద్ర వారి మనసుల నుంచి తొలగి పోయిందనే చెప్పాలి. సోషలిస్టు ఉద్యమ తొలి తరంలో బొంబాయి మేయర్‌గా విశేష పేరు ప్రఖ్యాతులు ఆర్జించిన యూసఫ్ మెహరాలీ, ఆధ్యాత్మిక సోషలిస్టు అచ్యుత్ పట్వర్ధన్‌లు బహుశా ఎవరి స్మృతిపథంలోనూ లేరేమో?!లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను సోషలిస్టు ఉద్యమ నాయకుడుగా కాకుండా గాంధేయ సర్వోదయ నాయకుడుగానే నేటి తరం వారు జ్ఞాపకం చేసుకుంటున్నారు. హస్తకళల పునరుద్ధరణకు విశేష కృషి చేసిన ఉదాత్తురాలిగా కమలాదేవి ఛటోపాధ్యాయను, సోషలిస్టు మేధావి, బౌద్ధ పండితుడుగా ఆచార్య నరేంద్ర దేవ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. సువిఖ్యాత మరాఠీ సాహిత్యవేత్తగా సానే గురూజీ, సాంఘిక సంస్కర్తగా బలేశ్వర్ దయాళ్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఓటీటీ సినిమా 'ఏ వతన్ మేరే వతన్' పుణ్యమా అంటూ సాహసోపేత స్వాతంత్ర్య యోధురాలుగా ఉషా మెహతా ఇప్పుడు అందరి స్మృతిపథంలో ఉన్నారు. గమనార్హమైన విషయమేమిటంటే వీరిలో ఏ ఒక్కరినీ సోషలిస్టు ఉద్యమ నేతగా జ్ఞాపకం చేసుకోవడం లేదు. రామ్ మనోహర్ లోహియాను ఒక సోషలిస్టుగా ప్రస్తావిస్తున్నారు. అయితే మండల్ పూర్వీకుడుగా మాత్రమే ఆ ప్రస్తావనలు ఉంటున్నాయి. మౌలిక సోషలిస్టు ఆలోచనాశీలిగా, నాయకుడుగా గుర్తు చేసుకోవడమనేది సకృత్తుగా జరుగుతోంది.విశిష్ట సోషలిస్టు ఉద్యమానికి మూలమైన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ 1934లో భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఏర్పాటయింది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామాజిక, ఆర్థిక సమానత్వ భావనలతో అనుసంధానించడం ద్వారా వలసపాలన వ్యతిరేకోద్యమాన్ని విప్లవీకరించేందుకు సోషలిస్టు పార్టీ కృషి చేసింది. జేపీతో సహా పలువురు నాయకులు తొలుత మార్క్సిస్టు సిద్ధాంత అనుయాయులే అయినప్పటికీ కమ్యూనిస్టుల వలే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగంగా ఉంటూ జాతీయోద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో జయప్రకాశ్ నారాయణ్, లోహియా, ఉషా మెహతా లాంటివారు చరిత్రాత్మక పాత్ర వహించారు. స్వాతంత్ర్యానంతరం సోషలిస్టులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి స్వతంత్ర ప్రస్థానాన్ని ప్రారంభించారు. కమ్యూనిస్టు పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్ష ప్రజాస్వామ్య పార్టీగా ప్రభవించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో చట్టసభలకు చెప్పుకోదగిన సంఖ్యలో ఎన్నికైన సోషలిస్టులు హిందీ భాషా రాష్ట్రాలలో వెనుకబడిన కులాలవారిని, పేద ప్రజలను సంఘటిత పరిచారు. భారత గణతంత్ర రాజ్య తొలినాళ్లలో భారత ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠ పరిచేందుకు కమ్యూనిస్టులతో పాటు సోషలిస్టులు అవిస్మరణీయమైన కృషి చేశారు.ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి కాలంలో పలువురు సోషలిస్టులు నిర్వహించిన పాత్ర భారత సోషలిస్టు ఉద్యమ చరిత్రలో మరొక ప్రతిష్ఠాత్మక అధ్యాయం. చాలా మంది ఆ 19 నెలలూ జైలు జీవితం గడిపారు. విద్యార్థి నాయకుడుగా పేరు పొంది, ఆ తరువాత ప్రొఫెసర్ అయిన రాజ్‌కుమార్ జైన్, సామాజిక క్రియాశీలి విజయ్ ప్రతాప్, ట్రేడ్ యూనియన్ నాయకుడు దలీప్ సింగ్ మొదలైన వారెందెరినో ఈ సందర్భంలో తప్పక ప్రస్తావించుకోవాలి.ఇంతకూ భారతీయ సోషలిజం ఏమిటి? చాలామంది భావిస్తున్నట్టు యూరోప్ లోని సోషల్ డెమోక్రాటిక్ సంప్రదాయానికి భారతీయ రూపం కానే కాదు. యూరోపియన్ సంప్రదాయం ఎన్నికల ప్రజాస్వామ్యం ద్వారా అసమానతలను పరిమితంగా తగ్గించడమే లక్ష్యంగా ఉన్న రాజకీయ భావజాలం మాత్రమే. భారతీయ సోషలిజంను ప్రశస్తంగా ప్రవచించిన చింతకుడు లోహియా. ఆయన సిద్ధాంతం విభిన్నమైనది. అదొక భావసాహసం. సోషలిస్టు భావ జాల యూరోప్ కేంద్రిత మూలాలను త్యజించి, సమస్త సమాజాలకు ఉపయుక్తమయ్యేలా సోషలిజం భావనకు ఆయన ఒక విలక్షణ రూపునిచ్చారు.

లోహియా సోషలిస్టు భావజాలంలోని నాలుగు అంశాలకు వర్తమాన భారతదేశంలో విశేష ప్రాసంగికత ఉన్నది. అవి: సమానత్వ భావనను ఆర్థిక దృక్కోణానికి పరిమితం చేయకుండా, కులం, జెండర్, జాతి, జాతీయత మొదలైన అంశాలకు కూడా వర్తింప చేశారు. మహిళా రిజర్వేషన్లు, కుల గణన, ఓబీసీ, ఎస్సీ కోటాలలో ఉపకోటాలకు సంబంధించిన చర్చలలో బహుళ, క్రమబద్ధమైన పొరలతో కూడిన సామాజిక సోపాన క్రమాలను అర్థం చేసుకునేందుకు లోహియా భావన దోహదం చేస్తుందిబీ సుస్థిర శ్రేయస్సుకు ప్రాధాన్యమిస్తూ పట్టణ, పారిశ్రామిక టెక్నోక్రాటిక్ అభివృద్ధి నమూనాపై పునరాలోచనకు భారతీయ సోషలిస్టులు పునాదులు వేశారు.

# రాయిపల్లి గ్రామంలో ఫ్రెండ్లీ వాలీబాల్ టోర్నమెంట్





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 30సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో రాయిపల్లి గ్రామంలో మంగళవారం యూత్ ఫర్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ రామచందర్ ప్రారంభించారు. అనంతరం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్ జట్టులో ప్రథమ బహుమతి నల్లంబల్లి, ద్వితీయ బహుమతి రాయిపల్లి, అలాగే జూనియర్స్ జట్టులో ప్రథమ బహుమతి రాయిపల్లి, ద్వితీయ బహుమతి ఉసిరికపల్లీ నిలిచాయి. వీరికి యూత్ ఫర్ హ్యూమానిటీ సభ్యులు బహుమతులను అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ.... "దసరా పండుగ సందర్భంగా పిల్లలకు ఒకచోట చేర్చి ఆడించాలి, అలాగే వారిలో ఐక్యతను పెంచాలి అనే ఉద్దేశ్యంతో ఈ టోర్నమెంట్ నిర్వహించాలని" తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ హ్యూమానిటీ అసోసియేషన్ సభ్యులు జాకీర్, అమీర్, అజర్, సద్దాం, ఆదిల్, అసద్, జంషేద్, గ్రామస్తులు రాంచందర్, మశు పటేల్, మొఇజ్ పటేల్, రవి, షఫీ, సద్దాం, సలీమ్, ముజీబ్ , అబెద్ లు పాల్గొన్నారు.

# రాయిపల్లి గ్రామంలో ఫ్రెండ్లీ వాలీబాల్ టోర్నమెంట్





## :- అన్నం పరబ్రహ్మ స్వరూపం తో సమానం

సందేశం టైమ్స్:పుల్కల్ మండలం ప్రతినిధి 30సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో నవరాత్రులు పుర స్కరించుకొని ఈరోజు దుర్గ భవాని మండపం దగ్గర గాండ్ల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోఅన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్ ఆ కాశి అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం తప్పనిసరి కావాలి. ఆ అమ్మను అనునిత్యం కొలిచే వారికి ఎటువంటి లోటు ఉండదు. ప్రతినిత్యం భోజనం చేసేటప్పుడు ఆ అమ్మను కృతజ్ఞత పూర్వకంగా ధ్యానం చేసుకొని విషయంలో మన తో పాటు ఉండే అనేక జీవులకు సమర్పించి భోజనం చేసినవారికి అతిధి అభ్యర్థి సేవనులకు ఆకలితో బాధపడే వారికి అన్న ప్రసాదాన్ని అందించే వారికి ఆ తల్లి అనుగ్రహం ఉంటుంది. మనం చేసే దానంలో స్వార్థం లేకుండ ఏ ఫలితం ఆశించకుండా చేస్తే ఆ దేవుడేదానాన్ని గ్రహించడానికి వస్తాడని అంటారు. కర్ణుడు బలి చక్రవర్తి మొదలైన వారి దగ్గరికి భగవంతుడే యాచకుడిగారించి వారికి మోక్షాన్ని ప్రసాదించినట్టు అన్నదానం జరిగే చోటుకు భగవంతుడు పేదవాడిగా రూపం దాల్చి వస్తాడు అని పురాణాలు చెబుతాయి. ఈ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన గాండ్ల సంతోష్ కుమార్ గారికి దుర్గ భవాని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారికి దుర్గామాత ఎల్లవేళలా తోడు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పుల్కల్ గ్రామం లో ఉదయ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గా భవాని దగ్గర అన్న ప్రసాదం

## :-అన్నదాన కార్యక్రమం మరియు లక్ష పుష్పార్చన కార్యక్రమం

## :- అన్నం పరబ్రహ్మ స్వరూపం తో సమానం









సందేశం టైమ్స్:పుల్కల్ మండలం ప్రతినిధి 30సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా నమస్తే పుల్కల్ మండల కేంద్రంలోని పుల్కల్ గ్రామంలో నవరాత్రులు పుర స్కరించుకొని ఈరోజు దుర్గ భవాని మండపం దగ్గర ఉదయ్ యూత్ ఆధ్వర్యంలోఅన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. అన్నం లేనిది ఏ ప్రాణి జీవించలేదు అన్నం ఎటువంటి లోటు లేకుండా దొరకడం అంటే సాక్షాత్ ఆ కాశి అన్నపూర్ణ అమ్మవారి అనుగ్రహం తప్పనిసరి కావాలి. ఆ అమ్మను అనునిత్యం కొలిచే వారికి ఎటువంటి లోటు ఉండదు. ప్రతినిత్యం భోజనం చేసేటప్పుడు ఆ అమ్మను కృతజ్ఞత పూర్వకంగా ధ్యానం చేసుకొని విషయంలో మన తో పాటు ఉండే అనేక జీవులకు సమర్పించి భోజనం చేసినవారికి అతిధి అభ్యర్థి సేవనులకు ఆకలితో బాధపడే వారికి అన్న ప్రసాదాన్ని అందించే వారికి ఆ తల్లి అనుగ్రహం ఉంటుంది. మనం చేసే దానంలో స్వార్థం లేకుండ ఏ ఫలితం ఆశించకుండా చేస్తే ఆ దేవుడేదానాన్ని గ్రహించడానికి వస్తాడని అంటారు. కర్ణుడు బలి చక్రవర్తి మొదలైన వారి దగ్గరికి భగవంతుడే యాచకుడిగారించి వారికి మోక్షాన్ని ప్రసాదించినట్టు అన్నదానం జరిగే చోటుకు భగవంతుడు పేదవాడిగా రూపం దాల్చి వస్తాడు అని పురాణాలు చెబుతాయి. అన్నదాన కార్యక్రమం మరియు లక్షపుష్పార్చన కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో ఉదయ్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 30నిర్మల్ జిల్లా గోదావరి నది తీరాన ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, చదువుల తల్లిగా కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని మంగళవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి , మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి చిలప్ చెడ్ మాజీ జెడ్పిటిసి చిలుముల శేషసాయి



రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి



తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్లె జయశ్రీ , ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, చంద్రం కృష్ణ గౌడ్, శివ్వపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, కూర్మ లక్ష్మణ్, కిషోర్ గౌడ్, శ్రీనివాస్ రావు, జంగం వెంకటేష్, శివరామ్ గౌడ్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా విధులకు వచ్చిన ఎస్ఐ ఆకస్మిక మృతి



విజయవాడ(వన్‌టౌన్) సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడలో బందోబస్తు విధుల నిమిత్తం వచ్చిన విజయనగరం జిల్లా పూసపాటిరేగ ఎస్ఐ వడ్డాది శ్రీనివాసరావు (52) ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనతో పాటుమరో నలుగురు కలసి హనుమాన్‌పేటలోని ఒక లాడ్జిలో బస చేశారు. ఉదయం విధులకు హాజరయేందుకు సిద్ధం కావడానికి బాత్‌రూమ్‌కు వెళ్లారు. బాత్‌రూమ్‌లో ప్రమాదవశాత్తు కాలుజారిపడి పోయాడు. వెంటనే స్పృహ కోల్పోయాడు. సహచరులు గమనించి 108కు ఫోన్‌చేశారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి శ్రీనివాసరావును పరిశీలించి అప్పటికే ప్రాణం పోయినట్లు నిర్ధారించారు. తర్వాత బంధువులకు సమాచారం అందజేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎర్రచందనం సంరక్షణకు రూ.82 లక్షలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే పెరిగే ఎర్రచందనం మొక్క జాతిని కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్‌బీఏ) ఏపీలో ఎర్రచందనం మొక్కల సంరక్షణ నిమిత్తం రాష్ట్ర జీవవైవిధ్య మండలికి రూ. 82 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ఒక లక్ష ఎర్రచందనం మొక్కలు పెంచి, వాటిని రైతులకు సరఫరా చేయనున్నారు. దీంతో అడవుల వెలుపల చెట్లు (ట్రీస్ అవుట్‌సైడ్ ఫారెస్ట్స్) పెంచే కార్యక్రమానికి తోడ్పాటు అందించడమే కాకుండా ఏపీలో మాత్రమే పెరిగే ఈ ఏకైక మొక్క జాతిని కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్లయింది. ఎర్రచందనం సంరక్షణ నిమిత్తం ఎన్‌బీఏ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అటవీ విభాగానికి రూ. 31.55 కోట్లకుపైగా అందజేసింది. ఎర్రచందనం మొక్కలు ముఖ్యంగా ఆగ్నేయ కనుమల ప్రాంతాల్లో పెరుగుతున్నాయి. ప్రత్యేకించి అనంతపురం, చిత్తూరు, కడపతో పాటు కర్నూలు జిల్లాల్లో ఏపుగా పెరిగే ఈ చెట్లు వాణిజ్య పరంగా చాలా ఖరీదైనవి. ఈ కారణంగానే వీటికి భారీ ముప్పు పొంచి ఉంది. దీన్ని పెద్ద ఎత్తున స్మగ్లింగ్ చేస్తున్నారు.

# తెగిపడిన విద్యుత్ వైరు



బొమ్మనహాళ్ సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): మండలంలోని ఉంతకల్లు గ్రామంలో పాత పంచా యతీ కార్యాలయం వీధిలో విద్యుత వైరు సాయంత్రం తెగిపడింది. ఆ సమయంలో వర్షం వస్తుండటంతో వీధిలో ఎవరూ లేరు. దీంతో పెనుప్రమాదం తప్పినట్లైంది. వైరు తెగిన విషయాన్ని గమనించిన స్థానికులు విద్యుత అధికారులకు సమాచారం అందించారు. చాలాకాలంగా 11 కేవీ వైర్లు దెబ్బతిని.. ప్రమాదకరంగా వేలాడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాత వైర్లను మార్చాలని కోరుతున్నారు.

# మరపగుంట్లలో చిరుత సంచారం!



వెలిగండ్ల, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): వెలిగండ్ల మండలం మరపగుంట్ల పంట పొలాల్లో చిరుత పులి సంచారంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. రోజూలాగే పనుల నిమిత్తం గ్రామస్థులు పొలాల్లోకి వెళ్లగా వారిని గమనించిన చిరుత అక్కడి నుంచి వెళ్లిపోయింది. రైతులు, కూలీలు భయాందోళన చెంది గ్రామంలోకి పరుగులు తీశారు. విషయం తెలిసి గ్రామస్థులు చిరుత సంచరించిన ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ దాని అడుగులను గుర్తించారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆప్రాంతానికి చేరుకు న్నారు. చిరుతపులి అడుగు జాడలను గుర్తించిన అధికారులు అవి చిరుత పులివా.. ఇతర జంతువివా? అని నిర్ధారించలేకపోయారు. ఇదిలాఉండగా పొలాల్లో చిరుతపులి కనిపించిందన్న సమాచారంతో పరిసర ప్రాంత గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాల వద్దకు రైతులు ఒంటరిగా వెళ్లకుండా కొన్నిరోజులపాటు జాగ్రత్త వహించాలని అటవీ అధికారులు సూచించారు

# బాలుడి మృతిపై విచారణ



ఉరవకొండ, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): పట్టణంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో ఈనెల 26న చాబాల గ్రామానికి చెందిన ఐదేళ్ల బాలుడు అహరూన కుమార్ మరణించిన ఘటనపై ప్రత్యేక బృందం అధికారులు విచారణ చేపట్టారు. ఈ మరణానికి డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని బాధితులు ఆరోపించిన నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణకు కలెక్టర్ ముగ్గురు అధికారులతో ఈ బృందాన్ని నియమించారు. ఆరోపణలున్న వైద్యుడు ఇస్మాయిల్‌ను సస్పెండ్ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. బృందంలోని సభ్యులు డీఎంహెచఓ ఈబీ దేవి, అనంతపురం సర్వజన ఆసుపత్రి పీడియాట్రీషన లోక్‌నాథ్, డీసీహెచ దేవిడ్ సెల్వరాజ్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపతున్నట్లు వారు తెలిపారు.

# నీట మునిగి ఇద్దరి మృతి



దేవరాపల్లి, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):మండలంలోని వేర్వేరు ప్రదేశాల్లో నీట మునిగి ఇద్దరు మృతిచెందారు. వీరిలో ఒకరు పదో తరగతి చదువుతున్న విద్యార్థి వున్నారు. ఈ సంఘటనలకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి.మండలంలోని తెనుగుపూడి శివారు రొంగలిపేటకు చెందిన పెనగంటి మోహన్‌రావు దేవరాపల్లిలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఉదయం స్నేహితుడు రొంగలి హేమంత్‌తో కలిసి సమీపంలోని రాజ చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లారు. అనంతరం మోహనరావు చెరువులో కలువ పువ్వును తీయడానికి నీటిలోకి దిగాడు. అక్కడ లోతు ఎక్కువగా వుండడంతో నీటిలో మునిగి పోయాడు. హేమంత్‌కు ఈత రాకపోవడంతో బిగ్గరగా కేకలు వేశాడు. సమీపంలో ఉన్నవారు వచ్చి చెరువులో దూకి మోహనరావు కోసం గాలించారు. కొద్దిసేపటి తరువాత బయటకు తీశారు. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మృతిచెందాడు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు దేవి, వెంకటరమణ కన్నీరుమున్నీరు అయ్యారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.మండలంలోని బి.కింతాడ గ్రామానికి చెందిన భరణికాన అప్పలరాజు (35) సోమవారం ఉదయం బహిర్భూమికని శారదా నది తీరానికి వెళ్లాడు. ఈ సమయంలో అతనికి ఫిట్స్ రావడంతో నీటిలో మునిగిపోయాడు. అప్పుడు సమీపంలో ఎవరూ లేకపోవడంతో కాపాడలేకపోయారు. ఎంతసేపైనా అప్పలరాజు ఇంటికి రాకపోవడంతో భార్య రత్నం గ్రామంలో పలువురిని వాకబు చేసింది. చెరువు వైపు వెళ్లినట్టు చెప్పడంతో అక్కడికి వెళ్లగా.. అప్పలరాజు మృతదేహం నీటిలో కనిపించింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దసరా సెలవులకు వచ్చి.. తిరిగిరాని లోకాలకు..



కొత్తపేట సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): దసరా సెలవులకు ఇంటికి వచ్చి ఆపై స్నేహితులతో కలిసి గోదావరి ఏటి కాలువలో స్నానానికి వెళ్లి యువకుడు మృతిచెందిన సంఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లి శివారు నక్కావారిపేటలో జరిగింది. ఎస్ఐ జి.సురేంద్ర తెలిపిన వివరాల ప్రకారం... వానపల్లి శివారు నక్కావారిపేటకు చెందిన నక్కా రాంబాబుకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నక్కా అఖిల్ (19) ఉదయం తమ్ముడు విజయ, స్నేహితులు యడ్ల రవితేజ, బుడితి సతీష్‌తో కలిసి అద్దంకివారిలంక సమీపంలో గల గోదావరి నదీపాయలో గల ఏటికాలువ వద్దకు స్నానానికి వెళ్లాడు. అఖిల్‌కు ఈత రాకపోవడంతో అవతలి గట్టుకు అరటిబొందలపై వెళ్తున్న తరుణంలో గల్లంతయ్యాడు. స్నేహితులు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు వారి ని ముగ్గుర్ని రక్షించగా అఖిల్ కోసం గాలించి నదీలోంచి బయటకు తీశారు. అపస్మారక స్థితి లో ఉన్న అఖిల్‌ను వెంటనే కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు మృతిచెందినట్టు తెలిపారు. దీంతో తండ్రి నక్కా రాంబా బు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేంద్ర తెలిపారు. భీమవరంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న అఖిల్ దసరా సెలువల కు ఇంటికి వచ్చిన ఇలా మృత్యువాత పడటం తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు జీర్ణించుకోలేకపోయారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బాధితులను పరామర్శించారు.

# మొరాయించిన ఈనామ్ సర్వర్



ఆదోని అగ్రికల్చర్,సెప్టెంబరు 30 (హేలాపురి న్యూస్): మార్కెట్ యార్డ్‌లో ఈ నామ్ సర్వర్ మొరాయించింది. దసరా పండుగ కావడం, ఖరీఫ్ పంట దిగుబడులు చేతికందడంతో రైతులు పత్తి దిగుబడులను భారీగా తీసుకొచ్చారు. ఉదయం రైతులు తమ కమిషన్ ఏజెంట్ దుకాణం ముందు విక్రయానికి తెచ్చిన పత్తి, వేరుశనగ, ఆముదం దిగుబడులు టెండర్‌కు ఉంచారు వ్యాపారులు బిడ్డింగ్ దాఖలు చేసే సమయంలో సర్వర్ మొరాయించడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు సర్వర్ కోసం వేచి చూశారు. అధిక దిగుబడులు విక్రయానికి రావడం మరోవైపు మేఘాలు కమ్ముకొని ఉండడంతో రైతులు ఆందోళన చెందారు. మార్కెట్ యార్డ్ అధికారులు విజయవాడ ఈనామ్ సాఫ్ట్‌వేర్ సిబ్బందితో చర్చించినా ఫలితం లేకపోవడంతో వెంటనే మ్యానువల్‌గా టెండర్ దాఖలు చేయాలని మైక్ ద్వారా అనౌన్స్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం 6:30గంటల వరకు కొనసాగింది. టెండర్ ఆలస్యంతో రాత్రి తూకాలు కొనసాగాయి. రైతులకు ఇబ్బంది కలగకుండా మాన్యువల్ టెండర్‌తో తూకాలు జరిపామని మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవింద్ తెలిపారు.

# ప్రాణం నిలబెట్టేందుకు పాట్లు!



చింతూరు, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): పాము కాటుకు గురైన మహిళ ప్రాణాలు కాపా డడానికి ఆ కుటుంబం నానా పాట్లు పడాల్సి వచ్చింది. వరదతో రహదారి మూసుకపోవడ ంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ముందు ఓ ద్విచక్ర వాహనంపై తర్వాత నాటు పడవపై చివరకు ఆటోపై ఆసుపత్రికి చేర్చాల్సి వచ్చింది. అల్లూరి జిల్లా చింతూరు మండలం పెద్దసీతనపల్లికి చెందిన శ్యామల రత్తమ్మ తన ఇంటి సమీపంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద వాచ్‌మెన్‌గా వ్యవహరిస్తోంది. ఎప్పటి మాదిరిగానే రత్తమ్మ టవర్ వద్ద శుభ్రం చేసేందుకు వెళ్లి పాము కాటుకు గురైంది. కుటుంబీకులకు విష యం తెలిపింది. పెద్ద సీతనపల్లి నుంచి చిం తూరు ఏరియా ఆసుపత్రికి వెళ్లాలంటే 12 కిమీ ప్రయాణం చేయాల్సి ఉంది. కాగా నడుమ సోకి లేరు వాగు పొంగి ఉండడంతో ఆ వైపు వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. దీంతో ద్విచక్ర వాహనంపై ఇద్దరు కలిసి ముందుగా రత్తమ్మను సోకి లేరు వాగు వద్దకు తరలించారు. వెనువెంటనే నాటు పడవపై సోకిలేరు వాగు దాటించారు. ఇక చీకటి వాగు కారణంగా రహదారి నీట ము నిగి ఉండడంతో ఆటోపై వయా వేగితోట మీదు గా చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోటిరెడ్డి రత్తమ్మకు చికిత్స అందించారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ కోటిరెడ్డి తెలిపారు.

# క్రీడా అకాడమీలకు పూర్వవైభవం

**మీడియా సమావేశంలో మాట్లాడుతున్న 'శాప్' కమిటీ సభ్యులు**

**త్వరలో పునఃప్రారంభానికి చర్యలు**



కార్పొరేషన్ (కాకినాడ) సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో వివిధ క్రీడా అకాడమీలను త్వరలో పునఃప్రారంభించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చర్యలు చేపట్టిందని బోర్డు సభ్యుడు, అకాడమీస్ కమిటీ సభ్యుడు ఎ.రమణారావు పేర్కొన్నారు. ఎ.రమణారావు, పేరం రవీంద్రనాథ్, కె.జగదీశ్వరి, పీబీవీ ఎస్ఎన్ రాజులతో ఏర్పాటైన శాప్ అకాడమీస్ కమి టీ కాకినాడ జిల్లా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించింది. క్రీడా అకాడమీల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న వసతులు, అదనంగా కావలసిన సౌకర్యాలను అధ్యయనం చేసింది. డీఎస్ఏ కార్యాలయంలో కమిటీ సభ్యులు మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తమ పర్యటన వివరాలను తెలియజేశారు. కమిటీ సభ్యుడు రమణారావు మాట్లాడుతూ కొవిడ్ సంక్షోభం, నిధుల కొరత కారణం గా రాష్ట్రంలో క్రీడా అకాడమీలు 2019లో మూతపడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా క్రీడా అకాడమీలను పునరుద్ధరిం చేందుకు శాప్ చర్యలు చేపట్టిందన్నారు. ఇందు లో భాగంగా విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు, తిరుపతి డీఎస్ఏల్లో అకాడమీల పునఃప్రారంభా నికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను, ఇంకా కావలసిన సౌకర్యాలను అధ్యయనం చేస్తున్నామన్నారు. ఏపి క్రీడా అకాడమీలను ఎక్కడ ఏర్పాటు చేసేందుకు అనువుగా ఉంటుందనే అంశాలపై తమ కమిటీ శాప్‌కు నివేదిక సమర్పించనుందన్నారు. వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో మెరుగైన క్రీడా శిక్షణ కల్పించేందుకు వంద మంది కోచ్‌ల నియామకానికి 'శాప్' రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోసం కోరిందన్నారు. క్రీడా అకాడమీలను పునఃప్రారంభించేందుకు శాప్ చర్యలు తీసుకుంటుందని... 14 నుంచి 16 రకాల క్రీడాం శాలు ఈ అకాడమీల పరిధిలో ఉంటాయన్నారు. సుమారు 150 మంది క్రీడాకారులకు శిక్షణ కల్పించేందుకు అనువుగా ఇండోర్, ఔట్‌డోర్ క్రీడా వేదికలు, హాస్టళ్లు, కిచన్లు, డైనింగ్‌హాళ్లు వంటి అవసరమైన అన్ని వసతులను ఈ అకాడమీల్లో కల్పిస్తామన్నారు. కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అ?థారిటీ స్టేడియంలో దాదాపు అన్ని క్రీడ ల శిక్షణకు తగిన వసతులు ఉన్నాయని డార్మిటరీ నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం, కోచ్‌ల నియామకం వంటి అంశాలను తమ పరిశీలనలో గుర్తించామన్నారు. వీటిపై శాప్‌కు నివేదిక సమర్పిస్తుందన్నారు. డీఎస్ఏ సిబ్బంది వేతనాల కుది ంపు, పెండింగు బకాయిల చెల్లింపు సమస్యలపై వినతిపత్రం కమిటీకి సమర్పించగా శాప్‌కు తెలియజేస్తామన్నారు. అలాగే పే అండ్ ప్లే విధానాన్ని రద్దు చేసి పేద క్రీడాకారులకు శిక్షణా వసతులను అందుబాటులోకి తెస్తామని కమిటీ స భ్యులు వివరించారు. జిల్లా క్రీడా మైదానంలోని వివిధ క్రీడా విభాగాల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. డీఎస్డీవో శ్రీనివాసరావు, డీఎస్ఏ కార్యాలయ సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్లు ఉన్నారు.

# వేధింపులు, దూషణలపై మున్సిపల్ కార్మికుల నిరసన




నరసరావుపేట సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మున్సిపల్, ఇంజనీరింగ్ కార్మికులపై స్కీం వర్కర్లపై వేధింపులు ఎక్కువయ్యాయని, అనంతపురంలో యూనియన్ నాయకుడు గౌరీశంకర్‌పై అధికారులు అక్రమ కేసు బనాయించి విధుల నుండి తొలగించాలనుకోవడం ఇందుకు నిదర్శనమని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్ విమర్శించారు. నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం మస్టర్ పాయింట్ వద్ద కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరులో మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశు ధ్య కార్మికురాలిపై దాడిచేసి దుర్భాషలాడిన జనసేన కార్పొరేటర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారీ మున్సిపల్ కార్మికులు రాజకీయ వేధింపులు, బెదిరింపులకు గురవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విధానానికి స్వస్థి పలకాలని డిమాండ్ చేశారు. పెరిగిన మున్సిపాలిటీ పరిధి, జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచకపోవడంతో కార్మికులపై పని భారం ఎక్కువవుతోందని ఆవేదన వెలిబుచ్చారు. కార్మికుల వేతనాల నుండి పిఎఫ్, ఇఎస్ఐ మినహాయిస్తున్నా పిఎఫ్, ఇఎస్ఐ కార్మికులకు దక్కడం లేదని, ఈ సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు సోమశేఖర్, సామ్రాజ్యం, ఖాసీం, నాగయ్య, కోటేశ్వరరావు, వెంకట్రావు, నాగరాజు పాల్గొన్నారు.

# కారులో దర్జాగా గంజాయి రవాణా



**స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న ఎస్పీ**

**ముగ్గురు నిందితుల అరెస్ట్**

**383.820 కిలోల గంజాయి, ఇన్నోవా క్రిష్టా కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్**

కాకినాడ క్రై సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): ఇన్నోవా కారుకు ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని స్టిక్కర్ వేసుకుని దర్జాగా అధికారుల వలే తిరుగుతూ గంజాయి రవాణా సాగిస్తూ అనుమానంతో కారు ఆపిన వారిని ఢీకొని అడ్డు అదుపులేని వేగ ంతో వెళ్తూ చివరికి కాకినాడ జిల్లా పోలీసులకు చిక్కారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి 383.820 కిలోల గంజాయి, ఇన్నోవా క్రిష్టా కారును స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురి కోసం గాలింపు చేపట్టారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకర్లకు ఎస్పీ జిబిందుమాధవ్ నిందితుల వివరాలు తెలిపారు. ఈ నెల 23న ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అనే బోర్డు ఉన్న ఇన్నోవా క్రిష్టా తెలుపు రంగు కారులో ఇద్దరు పురుషులు, ఒక మహిళా ప్రయాణం చేశారు. విశాఖపట్నం, భీమునిపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని జొన్నాడ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు, సిబ్బంది అనుమానంతో కారును ఆపగా డ్రైవరు కారును వేగంగా నడిపి టోల్‌ప్లాజా సిబ్బందిని బలంగా ఢీకొని గాయపర్చి కాకినాడ వైపు వెళ్లిపోగా కాకినాడ జిల్లా పోలీసులకు అక్కడ సిబ్బంది సమాచారం అందించారు. అనంతరం ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్, కిర్లంపూడి ఎస్ఐ టి.రఘునంధన్‌రావు సిబ్బందితో కలిసి కృష్ణవరం టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేశారు. టోల్‌ప్లాజా వద్ద కారును ఆపే క్రమంలో ఇన్నోవా డ్రైవర్ వెనుకకు తిప్పి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అక్కడే ఉన్న లారీని ఢీకొని పారిపోతుండగా కారు అద్దాలు పగిలి డ్రైవర్‌ను కారు నుంచి కిందకి దింపేందుకు ప్రయత్నం చేయగా డ్రైవర్ ఫోన్ కిందపడిపోయింది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే డ్రైవరు తీవ్రంగా ప్రతిఘటించి కారు నుంచి దిగకుండా ప్రత్తిపాడు వైపు కారును వేగంగా పోనిచ్చాడు. అయితే కిర్లంపూడి గ్రామంలో పైడితల్లి అమ్మ గుడి పక్కన ఉన్న రోడ్డుపై కారు నుంచి 2 గంజాయి ప్యాకెట్లు పడి ఉండడాన్ని పోలీసులు గమనించారు. అనంతరం ఈగల్ టీమ్ సహకారంతో ఐటీకోర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ నెల 25న ఆ కారును ట్రాక్ చేస్తూ వెళ్తు ండగా పెద్దాపురం మండలం ఆర్‌బి కొత్తూరు నుంచి చినబ్రహ్మదేవం గ్రామం వెళ్లే రోడ్డులోని పోలిమేర పుంత దారి పొలాల్లో కిట్‌కిట్ ప్లాస్టిక్ కవర్‌లో ప్యాకెట్లు ఉ న్నట్టు గుర్తించి 165 గంజా యి ప్యాకెట్లను పోలీసులు సీజ్ చేశారు. దీనిపై కిర్లంపూడి పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రేమ పెళ్లి నిరాకరించడంతో ఆత్మహత్య



మేడికొండూరు (గుంటూరు జిల్లా) సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): ప్రేమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో యువతీ యువకులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుంటూరు జిల్లాలో ఆలస్యంగా వెలుగుచూసింది. రైలుకు ఎదురు వెళ్లి యువకుడి చనిపోగా, ఈ విషయం తెలిసి అతన్ని పెళ్లి చేసుకున్న యువతి కూడా రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఈనెల 27న పేరేచర్ల- ఫిరంగిపురం రైల్వే స్టేషన్‌ల మధ్య చోటు చేసుకుంది. ఈ ఘటన వివరాలను అధికారులు వెల్లడించారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన కోనే గోపికష్ణ, మండలంలోని విశదల అండర్ రోడ్డు వద్ద గల ఎన్నారై ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ మూడో సంవత్సరం చదువుతున్నారు. అదే తరగతికి చెందిన గుంటూరు జిల్లా కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన బి లక్ష్మీ ప్రియాంక ప్రేమించుకున్నారు. మేజర్ల కావడంతో ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నారు. అబ్బాయి తరుపు బంధువులు ఈ ప్రేమ వివాహాన్ని వ్యతిరేకించారు. ఈ విషయాన్ని తట్టుకోలేక గోపికష్ణ, ప్రియాంక ఇరువురు మనస్థాపానికి గురయ్యారు. దీంతో గోపికృష్ణ ఈనెల 27న సాయంత్రం రైలుకు ఎదురు వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డారు. భర్త గోపికృష్ణ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న ప్రియాంక కూడా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. నరసరావుపేట రైల్వే పోలీసులు మృతదేహాలకు పంచనామా నిర్వహించి నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేపట్టారు.

# తాగునీటికి కటకట



రామచంద్రపురం సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): గోదావరి చెంతనే ఉన్న పలు గ్రామాల్లో తాగునీటి సమస్య వర్షాకాలంలోనూ వేధిస్తుంది. తాజాగా కె.గంగవరం మండలంలోని వాసాలరేవు మత్స్యకార గ్రామంలో వారం రోజులుగా తాగునీరు అందక గ్రామస్తులు కటకటలాడుతున్నారు. తాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా తాగునీరు అందకపోవడంతో 3 రోజుల క్రితం పంచాయతీ ద్వారా ఇంటికో బింది చొప్పున తాగునీటిని అందించి చేతులు దులుపుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల స్పందన ద్వారానే తాగునీటి కష్టాలు తప్పుతాయని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ ఉ న్నా దానికి తాగునీరు సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు చెబుతున్నారు. వృథాగా రక్షిత మంచినీటి పథకం కె.గంగవరం మండలంలోని దంగేరు గ్రామంలో 2006లో అప్పటి మంత్రి గొల్లపల్లి సూర్యారావు, ఎంఎల్‌ఎ పిల్లి సుభాష్‌చంద్రబోస్ చొరవతో రూ.383 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా దంగేరు పరిసర గ్రామాలైన వాసాలరేవు, కుదుపూరు, బోది లంక, దరువు పేట, తాళ్లపూడు, దొంగలగూడెం, కోవూరు వారి పేట, బట్లపాలిక, రావిదొడ్డిపేట, పేకేరు గ్రామాలకు మంచినీటి సరఫరా చేయాల్సివుంది. ఇందుకోసం 7 ఎకరాలు చెరువు అభివృద్ధి చేసి ఒహెచ్‌ఆర్ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఇటీవల ఈ పథకం నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో నీటి సరఫరా కావడం లేదు. దంగేరు గ్రామంలోనే 2 రోజులుగా తాగునీరు అందడం లేదు. అది కూడా ఫిల్టేషన్ లేకుండానే తాగునీరు అందుతోంది. దీని నిర్వాహణపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు ఆయా గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పరిశు భ్రమైన తాగునీరు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వైరస్ ధాటికి రొయ్య రైతు విలవిల

**ఎకరాకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నష్టం**

**నెల రోజుల వ్యవధిలో 70 శాతం చెరువులు ఖాళీ**

**దిక్కుతోచని స్థితిలో ఆక్వా రైతులు**



భీమవరం : – సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): పశ్చిమగోదావరి జిల్లా వేంద్ర గ్రామానికి చెందిన ఒక రైతు మూడెకరాల్లో ఆక్వా సాగు చేపట్టి సీడ్ వేశారు. నెల రోజులు గడవక ముందే చెరువుకు వైరస్ సోకింది. రొయ్యలు నీటిపై తేలడం చూసిన రైతు పట్టుబడి పట్టేశారు. ఎకరానికి రూ.2.50 లక్షల చొప్పున రూ.7.50 లక్షలు నష్టం వాటిల్లింది. దీంతో, సాగు చేయకుండా వదిలేశారు. –మోగల్లుకు చెందిన మరో రైతు మూడున్నర ఎకరాల్లో సాగు చేయగా వైట్‌స్పాట్ వైరస్ సోకి చెరువులోని రొయ్యలు రాత్రికి రాత్రికి చనిపోయి పెద్ద సంఖ్యలో తేలిపోయాయి. చెరువు దగ్గరకు ఉదయం వెళ్లి చూసిన రైతు బరువెక్కిన గుండెతో కంటతడి పెట్టుకున్నారు. కేవలం సీడ్ వేసిన 40 రోజుల్లోనే ఇలా జరగడంతో చేసేదేమీ లేక పట్టుబడి పట్టాల్సి వచ్చింది. సుమారు రూ.10 లక్షల వరకు నష్టపోయారు. ఇక సాగు చేయకూడదని నిర్ణయించుకుని చెరువు ఖాళీగా వదిలేశారు. –పెన్నాడ అగ్రహారానికి చెందిన ఇంకో రైతు రెండెకరాల్లో సాగు చేపట్టి 60 రోజులు గడిచాక పంట బాగుందని ఆనందంగా ఉన్న సమయంలో ఉన్నట్టుండి రాత్రికి రాత్రి చెరువు మొత్తం వైరస్ ధాటికి తిరగబడింది. మరో 25 రోజుల్లో పంట చేతికొచ్చే సమయానికి రొయ్యలు మృత్యువాత పడడంతో సుమారు రూ.8 లక్షల వరకు నష్టం వాటిల్లడంతో కన్నీరు మున్నీరయ్యాడు. జిల్లాలో ఒకప్పుడు డాలర్ పంటగా పిలవబడే ఆక్వా సాగు నేడు ప్రశ్నార్థకంగా మారింది. ఒకపక్క నాణ్యమైన సీడ్ లభించకపోవడం, ఫీడ్ ధరలు అధికంగా ఉ ండడం, విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచడం వంటి సమస్యలతో సతమతమవుతున్న ఆక్వా రైతాంగానికి ఊహించని రీతిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల దాడితో పరిస్థితి తలకిందులైంది. దీనికితోడు ఆక్వా చెరువులపై వైరస్ దాడి ప్రారంభించింది. దీంతో, ఆక్వా రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2.90 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు ఉంది. దీనిలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. దీనిపై వేలాది మంది ఆక్వారైతులు, ఆక్వా అనుబంధ పరిశ్రమల కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం ఆక్వా సాగుకు గడ్డు పరిస్థితులు ఎదురయ్యాయి. ఆక్వా చెరువులపై వివిధ రకాల వైరస్‌లు దాడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని అడ్డుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అయినా, పరిస్థితులు అదుపులోకి వచ్చే పరిస్థితి కనిపించట్లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఆక్వా చెరువులను విబ్రో, వైట్ స్పాట్ వైరస్ చుట్టుముట్టాయి. దీనికి తోడు ఫీడ్ అధికంగా వినియోగించడం, సీడ్ నాణ్యత లేకపోవడం, వాతావరణ మార్పులు, సాగుకు సాగుకు మధ్య సమయం ఇవ్వకపోవడం, చెరువులకు మురుగు బోదె లేకపోవడం వంటి వాటి వల్ల కూడా వైరస్ సమస్య మరింత పెరుగుతోంది. సాగుకు సాగుకు మధ్య కనీసం నెల రోజులు గడువు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ రైతులు పట్టుబడి పట్టిన వెంటనే మళ్లీ సీడ్ వేయడంతో వైరస్ ప్రబలుతోంది.

# సినిమా పైరసీ ముఠా అరెస్ట్

**తెలుగు చిత్ర పరిశ్రమకు**
**రూ.3,700 కోట్ల నష్టం**
**బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా**
**ఆదాయం : తెలంగాణ సిపి**






హైదరాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు ముఠాకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. తెలుగు సహా పలు భాషల సినిమాలను పైరసీ చేసినట్లు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా పైరసీ వల్ల తెలుగు చిత్ర పరిశ్రమకు రూ.3,700 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. 'టెలిగ్రామ్ ఛానల్స్, టొరెంట్స్ ద్వారా సినిమాల పైరసీ జరుగుతోంది. కొత్తగా ఎంఒ విధానంలోనూ చేస్తున్నారు. థియేటర్‌కు వెళ్లి కెమెరా ద్వారా రికార్డింగ్ చేసి పైరసీకి పాల్పడుతున్నారు. పైరసీ సినిమాలు అప్‌లోడ్ చేసి బెట్టింగ్, గేమింగ్ యాప్ ప్రకటనల ద్వారా ఆదాయం పొందుతున్నారు. జానా కిరణ్‌కుమార్ అనే వ్యక్తి ప్రధాన నిందితుడిగా ఉంటూ అతని ముఠా పైరసీకి పాల్పడేది. ఇతర భాషల చిత్రాలను రికార్డింగ్ చేసేందుకు పలువురు ఏజెంట్లను నియమించుకున్నారు. సినిమా పైరసీలకు నెదర్లాండ్స్‌కు చెందిన ఐపి అడ్రస్ వాడుతున్నారు. ఈ ముఠాను పట్టుకునేందుకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించామని సిపి తెలిపారు. పాట్నాలో మరో నిందితుడు అశ్వనీకుమార్ డిజిటల్ మీడియా సర్వర్స్ మొత్తం హ్యాక్ చేసేవారు. బిహార్‌లో ఉన్న అతని ఇంటికి మా టీమ్ వెళ్లింది. అతని ఇంటికి 22 సిసిటివి కెమెరాలు పెట్టుకున్నాడు. పట్నాలో కూర్చుని పలు కంపెనీల సైట్లను హ్యాక్ చేసేవాడు.

లక్ష డాలర్ల వరకు ఆర్జన

పైరసీ ద్వారా నిందితులు లక్ష డాలర్ల వరకు సంపాదించారు. ఈటీవీ విన్ కంటెంట్‌ను హర్షవర్ధన్ అనే వ్యక్తి పైరసీ చేశాడు. అతడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సిరిల్ అనే వ్యక్తి నెదర్లాండ్, ప్యారిస్ ఐపీ అడ్రస్‌లు పెట్టి సినిమాలు పైరసీ చేసి అప్‌లోడు చేస్తున్నాడు. ఇతనికి బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు నెలకు రూ.తొమ్మిది లక్షలు ఇస్తున్నారు. ఇప్పటి వరకు 500 సినిమాలు పైరసీ చేసినట్లు గుర్తించామని సిపి తెలిపారు.

# బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ వరల్డ్ రికార్డు



హైదరాబాద్ బ్యూరో : సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సరూర్‌నగర్ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమం రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించింది. అతిపెద్ద జానపద నృత్యంగా, అతిపెద్ద బతుకమ్మగా రికార్డు సృష్టించింది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో బతుకమ్మ కార్యక్రమం నిర్వహించారు. 63 అడుగుల ఎత్తయిన భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. ఒకేసారి 1354 మంది మహిళలతో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు హాజరయ్యారు. భారీ బతుకమ్మ చుట్టూ మహిళలు లయబద్ధంగా ఆడారు. మంత్రి సీతక్క బతుకమ్మపాట పాడి అలరించారు.

# శబరి ఎక్స్‌ప్రెస్.. ఇకపై సూపర్ ఫాస్ట్




**- నేటినుంచి మారనున్న రైలు నంబర్లు**
**%- నగరం నుంచి త్రివేంద్రంకు 2 గంటల ప్రయాణ సమయం ఆదా**

హైదరాబాద్ సిటీ: సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): సికింద్రాబాద్-త్రివేంద్రం మధ్య నడుస్తున్న శబరి ఎక్స్‌ప్రెస్( మంగళవారం నుంచి సూపర్ ఫాస్ట్ రైలుగా మారనుంది. ప్రస్తుతం 17229/30 నంబర్లతో నడుస్తున్న శబరి ఎక్స్‌ప్రెస్ ఇకనుంచి 20629/30 నంబర్లతో పరుగులు పెట్టనుంది. గతంతో పోల్చుకుంటే రైలు వేగం పెరగడంతో ఆ రైళ్లలో ప్రయాణించే వారికి సుమారు 2గంటల ప్రయాణ సమయం ఆదా కానుంది. నిన్న, మొన్నటివరకు సికింద్రాబాద్ నుంచి ప్రతిరోజూ మధ్యాహ్నం 12.20గంటలకు బయల్దేరే శబరి ఎక్స్‌ప్రెస్ మరుసటి సాయంత్రం 6.05గంటలకు త్రివేంద్రం చేరుకునేది.

తాజాగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్?గా మారాక ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 6.25 గంటలకు చేరనుంది. ఇంతకుముందు త్రివేంద్రంలో ఉదయం 6.45గంటలకు బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12.45గంటలకు సికింద్రాబాద్ వచ్చే శబరి ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ గా మారాక త్రివేంద్రంలో ఉదయం 6.45 గంటలకు బయల్దేరి సికింద్రాబాద్‌కు ఉదయం 11 గంటలకు చేరనుంది. శబరి ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ కావడంతో ప్రయాణ సమయం 2గంటలు ఆదా అవుతుందని ఆనందపడుతున్న ప్రయాణికులు సూపర్ ఫాస్ట్ చార్జీల రూపేణా జనరల్ సెకండ్ క్లాస్ టికెట్‌కు రూ.15, స్లీపర్, ఏసీ తరగతుల టికెట్లపై రూ.30నుంచి 40వరకు అదనంగా చెల్లించాల్సి రావడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు దక్షిణమధ్యరైల్వే ఆధ్వర్యంలో ఉండే శబరి ఎక్స్‌ప్రెస్ నిర్వహణ (మెయింటెనెన్స్) బాధ్యతలను నేటినుంచి సదరన్ రైల్వే చేపట్టనుందని రైల్వే ఉన్నతాధికారులు వెల్లడించారు.

# మంది అక్రమ విదేశీయులు డిపోర్ట్




హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్): హైదరాబాద్‌లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు విదేశీయులను సైబరాబాద్ పోలీసులు సాగనంపారు. ఇటీవల ఓ ఫాంహౌస్‌లో డీజే మోతతో పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో రాజేంద్రనగర్ జోన్ పోలీసులు దాడులు చేశారు. ఈ క్రమంలో అక్కడ విదేశీయులైన 14 మంది పురుషులు, 37 మంది మహిళలను గుర్తించారు. వారిలో 36 మంది నగరంలో అక్రమంగా ఉంటున్నట్లు విచారణలో తేలింది. అందులో ఏడుగురు పురుషులు, 29 మంది మహిళలు ఉన్నారు. వారంతా ఉగాండా, నైజీరియా, లైబీరియా, బోట్స్వానా, కెన్యా, కామెరూన్, మొజాంబిక్, జింబాబ్వే, ఘనా, మలావి దేశాలకు చెందిన వారని తెలిసింది. ఈ 36 మందిలో 21 మంది వద్ద సరైన పాస్‌పోర్టులు ఉండటంతో వారిని స్వదేశాలకు పంపించారు. ఢిల్లీలోని సంబంధిత విదేశీ రాయబార కార్యాలయాల నుంచి మరో ముగ్గురికి వన్ టైమ్ ట్రావెల్ డాక్యుమెంట్లు ఇప్పించి సాగనంపారు. 12 మంది వద్ద ఎటువంటి పత్రాలు లేవు. దీంతో వారిని పంపించేందుకు సంబంధిత దేశాల రాయబార కార్యాలయాలకు అధికారులు లేఖలు రాశారు.

# పనివాళ్లతో జర భద్రం సుమా..

**- నమ్మకంగా నటించి నట్టేట ముంచుతున్న కొందరు కేటుగాళ్లు**
**%- ప్రాణాలు తీసేందుకూ వెనుకాడని వైనం**
**- ఇబ్బడిముబ్బడిగా వెలసిన కేర్‌టేకర్ ఏజెన్సీలు**
**- పని మనుషుల ఎంపికలో యజమానులు అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**




హైదరాబాద్ ఎ సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):ప్రస్తుతం హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందింది. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి లక్షలాది మంది బతుకుదెరువు కోసం ఇక్కడికి వస్తున్నారు. వారిలో కొంతమంది కార్మికులుగా, ఇళ్లలో పనివాళ్లుగా, డ్రైవర్లు, ప్లంబర్లు, పెయింటర్లుగా చేరుతున్నారు. నగరంలో ఇంటి పనివారికి, కేర్ టేకర్లకు, డ్రైవర్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. దాంతో యజమానులు ఎవరిని పడితే వారిని నమ్మి పనిలో పెట్టుకుంటున్నారు. మరికొందరైతే ప్రైవేట్ ఏజెన్సీలను ఆశ్రయించి, వారు ఎవరిని పంపిస్తే వారినే పనిలో పెట్టుకుంటున్నారు. ఇలా పెట్టుకున్న కొందరితో ఒక్కోసారి ముప్పు వాటిల్లుతోంది.

పదిరోజులకే యజమానురాలి హత్య

కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. జార?ండ్‌కు చెందిన ఇద్దరు పనివాళ్లు పనిలో చేరిన పదిరోజులకే ఇంట్లో ఉన్న బంగారం, డబ్బుపై కన్నేసి, ఇంట్లో ఎవరూ లేని సమయంలో యజమానురాలైన రేణు అగర్వాల్‌ను కాళ్లు చేతులు కట్టేశారు. ఇంట్లో బంగారం, నగదు ఎక్కడుందో చెప్పాలని చిత్రహింసలకు గురిచేశారు. ఆ తర్వాత కుక్కర్‌తో తలపై మోది, కత్తితో గొంతుకోసి దారుణంగా హత్య చేసి ఇంటి నుంచి పరారయ్యారు. ఈ దారుణ హత్య వెలుగులోకి రావడంతో స్థానికులు, పోలీసులు ఉలిక్కిపడ్డారు.

%ఇటీవల జరిగిన ఘటనలు..

ఫ దోమలగూడ పరిధిలో ఓ ఇంట్లో పనికి చేరిన నేపాల్ దొంగలు.. నెలరోజుల్లోనే దొంగతనానికి పాల్పడ్డారు. వృద్ధులకు భోజనంలో మత్తుమందు కలిపి ఇచ్చి, రూ. కోటిన్నర విలువైన బంగారం, డబ్బు దోచుకొని ఉడాయించారు. ఇప్పటికీ వాళ్లు దొరకలేదు.

ఫ బతుకుదెరువుకోసం నగరానికి వచ్చిన వ్యక్తి ఓ బంగారం దుకాణంలో పనిలో చేరాడు. చేరిన నాలుగు రోజులకే యజమానికి టోకరా వేసి రూ. 30లక్షలతో చెక్కేశాడు. – పనిలో చేరిన మరుసటి రోజే 150 తులాల బంగారం, వజ్రాభరణాలతో ఉడాయించిన ఘటన గతంలో ఎన్‌ఆర్‌నగర్‌లో జరిగింది. ఇంటి యజమానులు పనిమీద బయటకు వెళ్లగానే పనిమనిషి ఇంట్లో ఉన్న వృద్ధుల కళ్లలో కారం చల్లి బంగారు నగలతో పరారయ్యారు. – యజమాని దుకాణంలో రూ. 9లక్షలు దోపిడీ చేసిన ఘటన ఈస్ట్ జోన్ పరిధిలో ఇటీవల వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్‌కు చెందిన వ్యాపారి సుల్తాన్‌బజార్ పరిధిలో మొబైల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. అందులో పనికి కుదిరిన రాజస్థాన్‌కు చెందిన వర్కర్ యజమాని వద్ద నమ్మకంగా పనిచేశాడు. యజమాని అతడితో మరో దుకాణం పెట్టించాడు. యజమానికి నష్టం చేకూర్చాలని దుర్బుద్ధి పుట్టిన వర్కర్ పథకం ప్రకారం తన రాష్ట్రం నుంచి స్నేహితుల ముఠాను పిలిపించి పదునైన ఆయుధాలతో షట్టర్ తెరిచి రూ. 9 లక్షలు దోచుకెళ్లారు.

# నేత్ర దానం




ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కుదిమల్ల గ్రామానికి చెందిన చేకూరు తిరుపతయ్య (75) అనారోగ్యంతో తెల్లవారుజామున మృతి చెందారు. తిరుపతయ్య బతికి ఉన్న సమయంలో నిత్యం తన వంతు పరోపకారం చేయిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే తన తండ్రి చనిపోయిన తర్వాత సైతం అదే ఒరవడిని కొనసాగిస్తూ తిరుపతయ్య సంతానం చేకూరి గోపాలరావు, నాగేశ్వరరావు, నరేంద్ర కుమార్, కాంపాటి పుల్లమ్మ తమ తండ్రి కండ్లను దానం చేశారు. దీంతో కొట్టా సరిత లయన్స్ క్లబ్ నల్లగొండ వారి ప్రోత్సాహంతో తిరుపతయ్య కార్నియల్స్‌ను సేకరించి ఖమ్మం నేత్ర నిధికి అందజేశారు. ఈ నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు, బంధువులు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికలపై ఎన్నో అనుమానాలు!

సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):స్థానిక సంస్థల ఎన్నికలపై సవాలక్ష అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవోపై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే, మరోవైపు షెడ్యూల్ విడుదల చేయడం పై అనేక సందేహాలు కలుగుతున్నాయి. అందులోనూ ఓ క్లారిటీ లేకుండా జిల్లా, మండల ప్రజా పరిషత్తులు, గ్రామ పంచాయతీలకు ఒకేసారి జారీ చేయడం తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నది. %లోకల్ బాడీ పాలకవర్గాలకు గడువు మీరి నెలలు గడుస్తున్నా పట్టని సర్కారు, ఇపుడు హడావిడి చేయడం వెనక పెద్ద రాజకీయ డ్రామా నడుస్తున్నదనే చర్చ జరుగుతున్నది. మరో పక్క ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న అధికారులు, ఏ మండలంలో.. ఏ విడతలో ఎలక్షన్లు నిర్వహిస్తామనేది ప్రకటించకపోవడం విస్మయానికి గురి చేస్తున్నది. మరో ఎనిమిది రోజులైతేనే ఏం జరుగుతుందనేదానిపై స్పష్టత వచ్చే అవకాశమున్నది. గ్రామ పంచాయతీలకు 2024 ఫిబ్రవరి 2న, మండల, జిల్లా ప్రజాపరిషత్తులకు అదే ఏడాది జూలై 4న పాలకవర్గాల గడువు ముగిసింది. అప్పటి నుంచి ఎన్నికల ఊసెత్తని రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు హడావిడిగా షెడ్యూల్ ప్రకటించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల హామీలో స్పష్టం చేసింది.ఆ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ ఆమోదానికి పంపింది. అది పెండింగ్‌లో ఉండగానే, బీసీల రిజర్వేషన్లపై ప్రత్యేక జీవోను ఇచ్చింది. ఈ జీవో ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు కేటాయిస్తూ శనివారం అధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించే రిజర్వేషన్లు 50 శాతం దాటవద్దని గతంలోనే సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పిస్తున్న 42 శాతం రిజర్వేషన్ల కారణంగా 50 శాతం దాటాయని అదే కాంగ్రెస్‌కు చెందిన కొందరు నాయకులు హై కోర్టును ఆశ్రయించినట్టు చర్చ జరుగుతున్నది.

## రేకొండలో జంతు ప్రేమికుడు లోకేందర్ గుండెపోటుతో మృతి



చిగురుమామిడి, సెప్టెంబర్ 30 (సందేశం టైమ్స్):చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన మోలుగురి లోకేందర్ (44) జంతు ప్రేమికుడు గుండెపోటుతో సోమవారం నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందాడు. రాత్రి చాతిలో నొప్పి రావడంతో వెంటనే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. %చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. శాతవాహన యూనివర్సిటీలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. లోకేందర్ గ్రామంలో అందరితో ఆత్మీయంగా కలిసి ఉండేవాడు. చిన్నతనం నుండే జంతువుల పట్ల అపారమైన మక్కువతో వందలాది కుక్కలను పెంచేవాడు. బీద కుటుంబానికి చెందిన వాడు కావడంతో గ్రామస్తులు అతని స్నేహితులు దహన సంస్కారాలకు విరాళాలు అందజేయాలని గ్రామస్తులను కోరారు. 7382980 675 నంబర్ కు ఫోన్ పే, లేదా గూగుల్ పే చేయాలని అతని మిత్ర బృందం కోరారు.



# క్రీడావార్తలు



## భారత్‌కు ట్రోఫీ ఎలా దక్కుతుంది..
## వాళ్లు క్రికెట్‌ను అవమానించారు: పాక్ కెప్టెన్




%ఆసియా కప్-2025 టోర్నీ ఆట కంటే ఇతర విషయాలతోనే ఎక్కువ చర్చనీయాంశంగా మారింది. దాయాది దేశాలైన భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఆటను వెనక్కి నెట్టేశాయి. మ్యాచ్ అనంతరం మైదానంలో చోటుచేసుకున్న వివాదాలే హైలైట్ అవుతున్నాయి. ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం ఆ వివాదాలు మరింత ముదిరాయి. ఏసీసీ అధ్యక్షుడు, పీసీబీ చీఫ్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి టీమిండియా నిరాకరించింది. దీంతో ఆయన ట్రోఫీ తీసుకుని వెళ్లిపోయారు ఈ మొత్తం పరిణామాలపై పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా స్పందించాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సల్మాన్.. టీమిండియా తీరుపై విమర్శలు గుప్పించాడు. 'ఆసియా కప్‌లో భారత్ ప్రవర్తన ఆశ్చర్యం కలిగించింది. మాతో కరచాలనం చేయకపోవడం నిరాశ కలిగించింది. వాళ్లు క్రికెట్‌నే అవమానపరిచారు. మెరుగైన జట్లు ఇలా చేయవు. టోర్నీ ఆరంభానికి ముందు విలేకరుల సమావేశంలో సూర్య నాతో కరచాలనం చేశాడు. ఆ తర్వాత అతడికి ఎవరి నుంచో ఆదేశాలు వచ్చాయి' అని సల్మాన్ పేర్కొన్నాడు.'పై నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారమే టీమిండియా ఆటగాళ్లు మాతో కరచాలనం చేయలేదు. ఆసియా కప్ విజేతలకు ఏసీసీ అధ్యక్షుడు ట్రోఫీ బహూకరించడం అనేది ఆనవాయితీ అతడి నుంచి ట్రోఫీ అందుకోకపోతే మీకు అదెలా వస్తుంది' అని సల్మాన్ ప్రశ్నించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ కార్యక్రమంలో రన్నరప్ చెక్‌ను సల్మాన్ విసిరేసిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

## ముఖేష్‌కు రజతం



ముఖేష్‌కు రజతం న్యూఢిల్లీలో జరుగుతున్న జూ నియర్ వరల్డ్ కప్ షూటింగ్ పోటీలలో గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ రజత పతకంతో మెరిశాడు. సోమవారం జరిగిన 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఫైనల్ ఏడవ రౌండ్‌లో ముఖేష్, అలెగ్జాండర్ కొవలేవ్ (తటస్థ అథ్లెట్)లిద్దరూ సమంగా నిలవడంతో షూటౌట్ నిర్వహించారు. ఈ షూటౌట్‌లో కోవలేవ్ స్వర్ణం గెలవగా, ముఖేషకు రజతం దక్కింది. భారత్‌కే చెందిన సూరజ్‌శర్మకు కాంస్యం లభించింది.

## అమ్మాయిలూ ఇక మీవంతు

గువాహటి: ఆసియాకప్ విజయ సంబరాల్లో మునిగి తేలుతున్న భారత క్రీడాభిమానులను అలరించేందుకు మరో అంతర్జాతీయ టోర్నీ సిద్ధమైంది. నేటి నుంచి 13వ మహిళల వన్డే వరల్డ్‌కపకు తెర లేవనుంది. ఈ మెగా టోర్నీకి 12 ఏళ్ల తర్వాత భారత్ ఆతిథ్యమిస్తుండడం విశేషం. మంగళవారం గువాహటిలో జరిగే ప్రారంభ మ్యాచ్‌లో శ్రీలంకతో హర్మన్‌ప్రీత్ బృందం తలపడనుంది. అయితే భారత మహిళల క్రికెట్ జట్టును మాత్రం ఈ విశ్వకప్ 47 ఏళ్లుగా ఊరిస్తూనే ఉంది. 1978లో మొదటి వరల్డ్‌కప్ జరిగింది. భారత జట్టు 2005, 2017 టోర్నీల్లో రన్నర్‌పతో సరిపెట్టుకుంది. 2022లో జరిగిన చివరి వరల్డ్‌కపలో ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఇప్పటిదాకా జరిగిన టోర్నీల్లో ఆసీస్ (7), ఇంగ్లండ్ (4) జట్లదే ఆధిపత్యం. 2000లో మాత్రమే న్యూజిలాండ్ నెగ్గింది. ఈసారి కూడా ఆసీస్, ఇంగ్లండ్ జట్లు ఫేవరెట్స్‌గా బరిలోకి దిగబోతున్నాయి. మరోవైపు భారత్ ఆతిథ్యమిచ్చిన 1978, 1997, 2013 టోర్నీల్లో ఆస్ట్రేలియా జట్టే చాంపియన్‌గా నిలవడం విశేషం.

టోర్నీ జరిగేది ఇలా..

ఈ వరల్డ్‌కపలో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, దక్షిణా ఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్తాన్ జట్లు పాల్గొంటున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిన జరిగే 8 లీగ్ మ్యాచ్‌లకు భారత్‌లో గువాహటి, ఇండోర్, విశాఖపట్టణం, నవీ ముంబై వేదికలు కానున్నాయి. అలాగే దాయాది పాక్ ఆడే మ్యాచ్‌లతోపాటు శ్రీలంక (కొలంబో)లో 11 లీగ్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. అక్టోబరు 5న భారత్-పాక్ పోరుతో పాటు, ఒకవేళ ఫైనల్‌కు ఈ రెండు జట్లు వస్తే కొలంబోనే వేదికగా ఉంటుంది. గ్రూప్ దశలో టాప్-4లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌లో ప్రవేశిస్తాయి.ఇటీవల వన్డే, టీ20ల్లో ఇంగ్లండ్‌పై గెలిచిన భారత మహిళల జట్టు ఆత్మవిశ్వాసంతో టోర్నీలో అడుగుపెట్టబోతోంది. ముఖ్యంగా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన భీకర ఫామ్‌లో ఉండడం జట్టుకు సానుకూలాంశం కానుంది. ఈ ఏడాది ఆడిన 14 వన్డేల్లో 928 పరుగులు సాధించింది.




ఇక కెరీర్‌లో ఐదో వరల్డ్‌కప్ ఆడనున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ ఇంగ్లండ్‌పై శతకం, ఆసీసపై హాఫ్ సెంచరీతో జోరు మీదుంది. గాయం నుంచి కోలుకున్న జెమీమా సైతం ఇంగ్లండ్‌తో వామప్ మ్యాచ్‌లో అర్ధసెంచరీ సాధించింది. అలాగే హర్లీన్, రిచా, దీప్తిలతో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా కనిపిస్తోంది. అయితే పేస్ విభాగం కాస్త బలహీనంగానే ఉంది. ఎందుకంటే రేణుకా సింగ్ మినహాయిస్తే క్రాంతి, అరుంధతి, అమన్‌జోత్ కలిపి 25 వన్డేలు మాత్రమే ఆడారు. దీనికితోడు వామప్ గేమ్‌లో అరుంధతి గాయంతో వీల్‌చైర్‌లో మైదానం వీడింది. తను ఎన్ని మ్యాచ్‌లు ఆడగలదో సందేహమే. అయితే స్వదేశీ పిచ్‌లపై తెలుగమ్మాయి శ్రీచరణి, దీప్తి, రాధా యాదవ్, స్నేహ్ రాణాల స్పిన్ ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. కానీ ఫ్లాట్ వికెట్ లభిస్తే వీరి ప్రభావం ఏమేరకు ఉండగలదో వేచిచూడాల్సిందే. ఏదిఏమైనా క్లిష్ట పరిస్థితుల్లో తడబాటు లేకుండా ముందుకుసాగితే భారత మహిళలు ఈసారి కప్ కొట్టడం కష్టం కాకపోవచ్చు. మరోవైపు టోర్నీ సహ ఆతిథ్య శ్రీలంక జట్టు చమరి ఆటపట్టు నేతృత్వంలో బరిలోకి దిగుతోంది. విశేషంగా రాణిస్తున్న 20 ఏళ్ల స్పిన్ ఆల్‌రౌండర్ దేవ్‌మి విహంగపై భారీ ఆశలే పెట్టుకుంది. సొంత గడ్డపైనే తమ ఐదు లీగ్ మ్యాచ్‌లను ఆడబోతుండడం వారికి అనుకూలించనుంది.

## క్రిస్ వోక్స్ రిటైర్మెంట్



లండన్: ఇంగ్లండ్ పేసర్ , 36 ఏళ్ల క్రిస్ వోక్స్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ పలుకుతున్నట్టు ప్రకటించాడు. నవంబరులో జరిగే యాషెస్ సిరీస్ కోసం ప్రకటించిన ఇంగ్లండ్ జట్టులో వోక్స్‌కు చోటు దక్కలేదు. అతడి రిటైర్మెంట్‌కు ఇదే కారణమని సమాచారం. 2011లో అరంగేట్రం చేసిన వోక్స్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా పేరు తెచ్చుకున్నాడు. 62 టెస్టుల్లో 2034 పరుగులు, 192 వికెట్లు.. 122 వన్డేల్లో 1524 రన్స్, 173 వికెట్లు.. 33 టీ20ల్లో 147 రన్స్, 31 వికెట్లు తీశాడు.

## అలా కీర్తిస్తుంటే గర్వంగా ఉంది




: ఆసియా టీ20 కప్ ఫైనల్లో అజేయ అర్ధ శతకం (69)తో పాకిస్థాన్‌పై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మకు సొంతగడ్డపై ఘన స్వాగతం లభించింది. సోమవారం రాత్రి దుబాయ్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తిలక్‌కు శాట్ చైర్మన్ కె.శివసేనా రెడ్డి, వీసీ-ఎండీ సోనీ బాలదేవి స్వాగతం పలికి, సత్కరించారు. ఎయిర్‌పోర్టు బయట తిలక్ సోదరుడు తరుణ్, కోచ్ సలాం బయాష్ అభిమానులతో కలిసి స్వాగతం పలికారు.అలా అంటుంటే..: దేశమంతా తన ఇన్నింగ్స్‌ను ఆకాశానికెత్తేస్తుంటే ఎంతో గర్వంగా ఉన్నదని తిలక్‌వర్మ అన్నాడు. 'ఆపరేషన్ తిలక్' అంటూ తన ఆటను కీర్తిస్తుంటే చెప్పలేనంత ఆనందంగా ఉందన్నాడు. ఇక ఫైనల్లో సాధించిన హాఫ్ సెంచరీ (69) తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుందని, జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్ అని తిలక్ అన్నాడు. 'ఫైనల్లో తీవ్రమైన ఒత్తిడి ఉంది. నేను బ్యాటింగ్ చేసే ముందు గట్టిగా ఊపిరి తీసుకొని, ప్రశాంతంగా ఆడేందుకు ప్రయత్నించా. పాక్ పేసర్లు మంచి వేగంతో బౌలింగ్ వేస్తున్నారు. బంతి.. బంతికి వైవిధ్యం చూపిస్తూ పరీక్షించారు. అవన్నీ తట్టుకొని సాధించిన ఈ అర్ధ శతకం చిరకాలం గుర్తుంటుంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఈ స్థానంలోనైనా ఆడేందుకు జట్టంతా ముందే సన్నద్ధమై ఉంది. మధ్యలో వికెట్ నెమ్మదించినపుడు కోచ్ గౌతం గంభీర్‌తో మాట్లాడా. ఆయన సలహాలు బాగా ఉపకరించాయి. ఒత్తిడిని అధిగమించి సంజు శాంసన్, శివం దూబే ఆడిన తీరు అద్భుతం' అని తిలక్ అన్నాడు.

## రింకూకు స్వర్ణం



న్యూఢిల్లీ: వరల్డ్ పారా అథ్లెటిక్ చాంపియన్‌షిప పురుషుల జావెలిన్ త్రో ఎ46 ఈవెంట్‌లో రింకూ హుడా స్వర్ణం కైవసం చేసుకున్నాడు. భారత్‌కే చెందిన సుందర్ రజతం గెల్చుకున్నాడు. పురుషుల షాట్‌పుట్‌లో బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ రొంగలి రవి (10.10 మీటర్లు) ఆరో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ప్రస్తుతం భారత్ రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యంతో మొత్తం ఐదు పతకాలతో పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

## మరి కొద్ది రోజుల్లో భారత్‌తో టెస్టు సిరీస్..
## టోర్నీకి కీలక వెస్టిండీస్ ప్లేయర్ దూరం



ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్‌ను ఫుల్లుగా ఎంజాయ్ చేసిన భారతీయులను త్వరలో భారత్ వర్సెస్ వెస్టిండీస్ టెస్టు సిరీస్ ఎంటర్‌టెయిన్ చేయనుంది. అక్టోబర్ 2వ తేదీ నుంచి ఈ రెండు టెస్టుల టోర్నీ ప్రారంభం కానుంది. టోర్నీ కోసం ఇప్పటికే భారత్‌కు చేరుకున్న వెస్టిండీస్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. జట్టుకు కీలక బౌలర్‌గా ఉన్న అల్జారీ జోసెఫ్ వెన్ను గాయం కారణంగా టోర్నీ నుంచి తప్పుకున్నారు. రెండు టెస్టులకూ దూరమయ్యాడు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది.

%అల్జారీ స్థానాన్ని మరో పేసర్ జెడియా బ్లేడ్స్‌ను భర్తీ చేయనున్నాడు. అయితే, జెడియాకు టెస్టు క్రికెట్ ఆడిన అనుభవం లేకపోవడం జట్టును కాస్త కలవరపాటుకు గురి చేస్తోంది. టీ20, వన్డే ఫార్మాట్‌లు రెండింటిల్లో కలిపి అతడు ఏడు మ్యాచుల్లో ఆడి జస్ట్ నాలుగు వికెట్లు తీశాడు. అంతకుముందు మరో పేసర్ షమర్ జోసెఫ్ కూడా గాయం కారణంగా జట్టుకు దూరం కావడంతో అతడి స్థానంలో ఆల్ రౌండర్ జోహన్ లేన్‌ను బోర్డు జట్టులోకి తీసుకుంది.

ఇక అక్టోబర్ 2-6 మధ్య అహ్మదబాద్‌లో తొలి టెస్టు జరగనుంది. అక్టోబర్ 10-14 మధ్య ఢిల్లీ వేదికగా రెండో టెస్టు నిర్వహించనున్నాడు. ఇప్పటికే ఇరు దేశాలు తమ టెస్టు జట్లను ప్రకటించినా వెస్టిండీస్‌కు మాత్రం చివరి నిమిషంలో జట్టు కూర్పును మార్చకతప్పలేదు.

రోస్టన్ ఛేజ (కెప్టెన్), జోమెల్ వారికన్ (వైస్ కెప్టెన్), అలిక్ అథనాజ్, జాన్ కాంప్‌బెల్, కెవ్లాన్ ఆండర్సన్, చంద్రపాల్, టాగెనరైన్, జస్టిన్ గ్రీవ్స్, జేడెన్ సీల్స్, ఖారీ పియరీ, ఆండర్సన్‌ఫిలిప్, బ్రాండన్ కింగ్, జెడియా బ్లేడ్స్, జోహాన్ లేన్, టెవిన్ ఇమ్లాచ్, షాయ్ హెూప్

టీమిండియా జట్టు

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదుత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్, జగదీశన్, సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్

# బిజినెస్



## భారీగా పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 30న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 16, 410కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 06, 710కి చేరింది నిన్నటితో పోల్చుకుంటే దాదాపు వెయ్యి రూపాయల మేర బంగారం ధర పెరిగింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 16, 560కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 06,




860కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 16, 410కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 06, 710కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే వంద రూపాయిల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## లాభాల నుంచి నష్టాల్లోకి.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గత ఏడు సెషన్లుగా వరుసగా నష్టాలనే చవిచూస్తున్న దేశీయ సూచీలు మంగళవారం మాత్రం అదిరే లాభాలతో మొదలయ్యాయి. అయితే కాసేపటికి మళ్లీ కిందకు దిగి వచ్చాయి. ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను కిందకు లాగుతున్నాయి. ఫైనాన్సియల్, మెటల్ రంగాలు మాత్రం లాభాలను అర్జిస్తున్నాయి. మార్కెట్ మొదలైన సమయంలో మొత్తం 16 రంగాలు లాభాలతో మొదలయ్యాయి. ప్రస్తుతం సూచీలు లాభనష్టాలతో దోబూచులాడుతన్నాయి.సోమవారం ముగింపు (80, 364)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. ఒక దశలో 300 పాయింట్లకు పైగా లాభపడింది. అయితే ఆ తర్వాత మళ్లీ కిందకు దిగజారింది. ప్రస్తుతం ఉదయం 10:15 గంటల సమయంలో సెన్సెక్స్ 30 పాయింట్ల నష్టంతో 80, 449 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 3 పాయింట్ల లాభంతో 24, 638 వద్ద కొనసాగుతోంది %సెన్సెక్స్‌లో కోఫోర్జ్ లిమిటెడ్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, డెలివరీ, హిందుస్థాన్ జింక్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి డిక్సన్ టెక్నాలజీస్, ఆర్బీఎల్




బ్యాంక్, కమ్మిన్స్, భారత్ ఫోర్జ్, ఎమ్‌సీఎక్స్ ఇండియా షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 13 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 119 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.74గా ఉంది.

## అక్టోబరు 6న టాటా క్యాపిటల్ ఐపీఓ




ముంబై: టా టా సన్స్ అనుబంధ ఎన్‌బీఎఫ్‌సీ టాటా క్యాపిటల్ అక్టోబరు 6వ తేదీన తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) జారీ చేయనున్న ట్టు ప్రకటించింది. రూ.15,512 కోట్ల సమీకరణ లక్ష్యం గా రంగంలోకి దిగుతున్న ఈ సంస్థ షేరు ధర శ్రేణిని రూ.310–326గా ప్రకటించింది. గరిష్ఠ ధరలో కంపెనీ విలువ రూ.1.38 లక్షల కోట్లవుతుంది. అక్టోబరు 8వ తేదీన ఇష్యూ ముగుస్తుంది. మొత్తం 47.58 కోట్ల షేర్లను విడుదల చేస్తుండగా అందులో 21 కోట్ల తాజా షేర్లున్నాయి. 26.58 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయిస్తారు.ఆర్థిక రంగంలో అతి పెద్ద ఇష్యూ: ఈ ఏడాది లో ఇదే అతి పెద్ద ఇష్యూ అవుతుంది. దేశీయ ఆర్థిక రంగంలో అయితే ఇప్పటివరకు ఇదే అతి పెద్ద ఇష్యూ. ఇటీవల సంవత్సరాల్లో టాటా గ్రూప్ నుంచి విడుదలవుతున్న రెండో ఇష్యూ ఇది. ఎన్‌బీఎఫ్‌సీగా గుర్తించిన 3 సంవత్సరాల్లోగా ఐపీఓ జారీ చేయాలన్న నిబంధనకు అనుగుణంగా ఈ ఇష్యూ జారీ చేస్తున్నారు.స్టాక్ మార్కెట్ ఆటుపోట్లు టాటా గ్రూప్‌లోని 16 కంపెనీల షేర్ల ధరలను గుంజేస్తున్నాయి. గత ఏడాది కాలంలో ఈ కంపెనీల షేర్ల మార్కెట్ విలువ (మార్కె ట్ క్యాప్) 7,500 కోట్ల డాలర్ల (సుమారు రూ.6.65 లక్షల కోట్లు) మేర క్షీణించింది. గత అక్టోబరులో దాదాపు 40,000 కోట్ల డాలర్ల వరకు ఉన్న ఈ కంపె నీల మార్కెట్‌విలువ ప్రస్తుతం 32,500 కోట్ల డాలర్లకు (సుమారు రూ.28.84 లక్షల కోట్లు) పడిపోయింది. టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీల షేర్ల మార్కెట్ విలువ గత రెండేళ్లలో ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. హెచ్–1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ఈ నెల 19న ప్రకటించారు. అప్పటి నుంచి చూసినా ఈ కంపెనీల షేర్ల మార్కెట్ క్యాప్ 2,000 కోట్ల డాలర్లు పతనమయింది.

## వెండి కిలో లక్షన్నర




**రూ.1.20 లక్షల చేరువలో పసిడి**
**వెండి ధర ఒకే రోజు రూ.7,000 పెరుగుదల**
**వారంలో రూ.19,050 అప్**

న్యూఢిల్లీ: బులియన్ మార్కెట్ ర్యాలీకి ఇప్పట్లో బ్రేక్ పడే సూచనలు కనిపించడం లేదు. సోమవారం దేశీయ మార్కెట్లో బంగారం, వెండి ధరలు మరో జీవిత కాల గరిష్ఠ స్థాయిని తాకాయి. ఢిల్లీ స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి (24 కేరట్స్) బంగారం ధర రూ.1,500 పెరిగి రూ.1,19,500కు చేరిం ది. కిలో వెండి ధర ఒకే రోజు రూ.7,000 పెరిగి రూ.1.5 లక్షలను తాకింది. దీంతో గత వారం రోజుల్లోనే కిలో వెండి ధర రూ.19,051 పెరిగినట్టయింది.ఈ ఏడాది ఇప్పటి వరకు చూస్తే దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి మదుపరులకు బంపర్ లాభాలు పంచాయి. గత ఏడాది డిసెంబరు 31న రూ.78,950 పలికిన 10 గ్రాముల మేలిమి బంగారం ఇప్పటి వరకు రూ.40,550 (51.36న) పెరిగి రూ.1,19,500కు చేరింది. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.89,700 నుంచి రూ.60,300 (67.22న) పెరిగి రూ.1.5 లక్షల రికార్డు స్థాయికి చేరింది. సెన్సెక్స్, నిఫ్టీలు ఇదే కాలంలో ఎలాంటి ఎదుగూ బొదుగూ లేకుండా మదుపరులను నిరాశ పరిచాయి.

తెలుగు రాష్ట్రాల్లో

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. 10 గ్రాముల మేలిమి బంగారం సోమవారం హైదరాబాద్‌లో రూ.1,16,400 వద్ద, కిలో వెండి రూ.1.59 లక్షల వద్ద ట్రేడయ్యాయి. గత వారం 10 గ్రాముల మేలిమి బంగారం ?ధర తెలుగు రాష్ట్రాల్లోనూ (ప్రొద్దుటూరు) రికార్డు స్థాయిలో రూ.1.19 లక్షలకు చేరింది. విశాఖలో కిలో వెండి ధర గత వారం రికార్డు స్థాయిలో రూ.1.59 లక్షలు నమోదు చేసింది.

అంతర్జాతీయ మార్కెట్

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. డిసెంబరులో డెలివరీ ఇచ్చే బంగా రం ఔన్స్ (31.10 గ్రాములు) ధర సోమవారం రెండు శాతానికి పైగా పెరిగి 3,860.45 డాలర్లను తాకింది. ఔన్స్ వెండి ధర 2 శాతం పైగా పెరిగి 47.39 డాలర్లను తాకింది.

ఫ్యూచర్స్ మార్కెట్

ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ సోమవారం బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరాయి. అక్టోబరులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల పసిడి ధర మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజిలో రూ.1,204 (1.06న) లాభంతో రూ.1,14,992కి, డిసెంబరు కాంట్రాక్టు ధర రూ.1,034 (0.9న) లాభంతో రూ.1,15,925కు చేరాయి. గత వారం రోజుల్లోనే ఫ్యూచర్స్ మార్కెట్‌లో పసిడి ధర రూ.4,188 (3.77న) పెరిగింది. డిసెంబరులో డెలివరీ ఇచ్చే కిలో వెండి ధర సోమవారం ఎంసీఎక్స్‌లో రూ.2,290 (1.61న) లాభంతో రూ.1,44,179కు చేరి రికార్డు సృష్టించింది. వచ్చే ఏడాది మార్చి లో డెలివరీ ఇచ్చే కిలో వెండి ధర ఎంసీఎక్స్‌లో రూ.2,559 లాభంతో రూ.1,45,817ను తాకింది.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రధాన ఆర్థిక పరిస్థితుల్లో ఎలాం టి మార్పులు కనిపించడం లేదు. దీంతో బంగారం, వెండి ధరలు రికార్డుల మీద రికార్డులు నమో దు చేస్తున్నాయి. ప్రస్తుతం 3,860.45 డాలర్లను బ్రేక్ చేసిన ఔన్స్ పసిడి ధర త్వరలోనే 4,000 డాలర్లకు చేరే అవకాశం ఉందని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సంస్థ ప్రెషియస్ మెట ల్స్ సీనియర్ అనలిస్ట్ మానవ్ మోదీ అంచనా. అదే జరిగితే దేశీయ మార్కెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1.25 లక్షలకు, కిలో వెండి ధర రూ.1.75 లక్షలకు చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. అయితే ఈ వారాంతంలో బులియన్ మార్కెట్‌లో కొద్దిపాటి ప్రాఫిట్ బుకింగ్ అమ్మకాలు జరిగే అవకాశం కూడా ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## సంగం టర్నోవర్ లక్ష్యం రూ 2300 కోట్లు




: సంగం డెయిరీ 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,019 కోట్ల టర్నోవర్ నమోదు చేసింది. వచ్చే ఏడాది రూ.2,300 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వెల్లడించారు. వడ్లమూడిలో సోమవారం వార్షిక సర్వసభ్య సమావేశంలో (ఏజీఎం) మాట్లాడుతూ ప్రస్తుతం సంగం డెయిరీ రోజుకు 8.20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించి దాని ద్వారా మరిన్ని నూతన ఉత్పత్తులను మార్కెట్లో ప్రవేశపెడతామన్నారు. గత ఐదేళ్లుగా తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీకి అవసరమైన నెయ్యిని కూడా సరఫరా చేస్తున్నట్టు చైర్మన్ తెలిపారు. త్వరలో సంగం ఉత్పత్తులను తెలంగాణలోని వరంగల్ జిల్లాలోనూ విక్రయిస్తామన్నారు. నాయుడుపేట సెజ్‌లో కేటాయించిన భూమిలో త్వరలోనే కొత్త ప్లాంటు నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్టు చెప్పారు.

## ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా శిరీష్ చంద్ర ముర్ము

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డిప్యూటీ గవర్నర్‌గా శిరీష్ చంద్ర ముర్ము నియమితులయ్యారు. అక్టోబరు 8వ తేదీ పదవీ విరమణ చేస్తున్న ఎం.రాజేశ్వరరావు స్థానంలో ముర్మును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడు సంవత్సరాల కాలానికి డిప్యూటీ గవర్నర్‌గా ఆయన నియామకానికి నియామక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదముద్ర వేసింది. ఆయన ప్రస్తుతం ఆర్‌బీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సూపర్‌విజన్‌ను పర్యవేక్షిస్తున్నారు. ఆర్‌బీఐ చట్టం 1934 కింద ఆర్‌బీఐలో నలుగురు డిప్యూటీ గవర్నర్లుంటారు. వారిలో ఇద్దరిని అంతర్గతంగా ఆర్‌బీఐ నుంచి ఎంపిక చేస్తారు. ఒకరిని వాణిజ్య బ్యాంకింగ్ రంగం నుంచి ఎంపిక చేసి మరొక డిప్యూటీ గవర్నర్‌గా ఆర్థికవేత్తను నియమిస్తారు. ప్రస్తుతం టీ.రబిశంకర్, స్వామినాథన్.జే, పూనమ్ గుప్తా ఇతర డిప్యూటీ గవర్నర్లుగా ఉన్నారు. సూపర్‌విజన్ శాఖలో ఆయనకు గల విస్తృత అనుభవం ప్రస్తుత అంతర్జాతీయ అస్థిరతలు, దేశీయ సంస్కరణల నేపథ్యంలో దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని




అధికారులంటున్నారు.%ఎంపీసీ సమావేశం షురూ: రాబోయే రెండు నెలల కాలానికి అనుసరించాల్సిన ద్రవ్యపరపతి విధానాన్ని నిర్ణయించేందుకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నాయకత్వంలో ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశం సోమవారం ప్రారంభమయింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006